www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
15 జూలై 2023
సంపుటి:1 సంచిక:265

# విశాల భారతి

తెలుగు దినపత్రిక





# జాబిల్లి కోసం చంద్రయాన్-3



### ఇస్రో శాస్త్రవేత్తలకు సెల్యూట్: ప్రధాని మోదీ

చంద్రయాన్ 3 భారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించిందని, ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన రోజని ప్రధాని నరేంద్ర మోదీ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. చంద్రయాన్ 3 ప్రతి భారతీయుడి కలలను, ఆశయాలను ఉన్నతంగా ఉంచుతుందని, ఈ మహత్తర విజయం మన శాస్త్రవేత్తల నిర్విరామ అంకితభావానికి నిదర్శనమని, వారిలోని స్ఫూర్తికి, నైపుణ్యానికి తాను సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.



### కీలక మైలురాయిని చేరింది : ముఖ్యమంత్రి కేసీఆర్

చంద్రయాన్-3ని ఇస్రో విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శాస్త్రవేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్ 3 విజయవంతం కావడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన రంగం.. కీలక మైలురాయిని దాటిందని సీఎం అన్నారు.

## చరిత్ర సృష్టించిన భారత అంతరిక్ష సంస్థ

- మధ్యాహ్నం 2.35 నిమిషాలకు గాలిలోకి రాకెట్
- కక్ష్యలోకి విజయవంతంగా చేరిన చంద్రయాన్-3 ప్రవేశం
- ల్యాండర్, రోవర్‌తో జాబిలి దిశగా ప్రయాణం మొదలు
- ఆగస్టు 23వ తేదీన చంద్రుడిపై ల్యాండర్ దిగే అవకాశాలు
- రూ.613 కోట్లతో చంద్రయాన్-3 ప్రాజెక్టు చేపట్టిన ఇస్రో

**హైదరాబాద్ - విశాలభారతి:**

ఇస్రో మరో రికార్డు సృష్టించింది. చంద్రుడి దిశగా చంద్రయాన్3 విజయవంతంగా ప్రయాణాన్ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ సెంటర్ నుంచి ఇవాళ ఎల్‌వీఎం3 ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకువెళ్లింది. చంద్రయాన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను ఆ రాకెట్ మోసుకువెళ్లింది. ఇవాళ సరిగ్గా మధ్యాహ్నం 2.35 నిమిషాలకు రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ గాలిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అన్ని దశల్లోనూ ఆ రాకెట్ బూస్టర్లు సక్రమంగా మండాయని ఇస్రో సైంటిస్టులు తెలిపారు. ల్యాండర్, రోవర్‌తో చంద్రయాన్3 జాబిలి దిశగా వెళుతుంది. అన్ని సరైన క్రమంలో సాగితే ఆగస్టు 23వ తేదీన చంద్రుడిపై ఆ ల్యాండర్ దిగే అవకాశాలు ఉన్నాయని ఇస్రో ప్రకటించింది. చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు పేలోడ్‌లో ప్రత్యేక పరికరాన్ని పంపుతున్న విషయం తెలిసిందే. అంతకుముందు ఇస్రో ప్రయోగాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు. సతీశ్ ధావన్ సెంటర్ వద్ద ఉన్న గ్యాలరీ నుంచి ఆ ప్రయోగాన్ని వందలాది మంది వీక్షించారు. ఇస్రో శాస్త్రవేత్తలు, మాజీ శాస్త్రవేత్తలు కూడా చంద్రయాన్ ప్రయోగాన్ని స్వయంగా వీక్షించారు. 613 కోట్లతో చంద్రయాన్3 ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే.

ప్రయోగం జరిగిన కాసేపటికి రాకెట్ నుంచి చంద్రయాన్3 విజయవంతంగా వేరుపడగానే.. ఇస్రో శాస్త్రవేత్తలు ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకున్నారు. కక్ష్యలోకి చంద్రయాన్ ప్రవేశించిందని, అది చంద్రుడి దిశగా తన పయనాన్ని మొదలుపెట్టినట్లు ఇస్రో చీఫ్ సోమనాథ్ ప్రకటించారు. పారామీటర్స్ అన్నీ నార్మల్‌గా సాగుతున్నట్లు ఇస్రో శాస్త్రవేత్త తెలిపారు. మూన్ జర్నీ ఇప్పుడే మొదలైనట్లు మిషన్ డైరెక్టర్ పేర్కొన్నారు. ఎల్‌వీఎంలో ఇది ఏడో వెహికిల్ అని, అన్నీ సక్సెస్‌ఫుల్‌గా నింగిలోకి దూసుకువెళ్లాయని, దీంతో ఎల్‌వీఎంలో వంద శాతం మన పర్ఫెక్ట్‌గా ఉన్నామని ఇస్రో శాస్త్రవేత్త తెలిపారు. ఎల్‌వీఎం3 ఎం4 రాకెట్ విజయవంతంగా చంద్రయాన్3ని కక్ష్యలోకి తీసుకువెళ్లినట్లు ఇస్రో తన ట్విట్టర్‌లో తెలిపింది. కక్ష్యలోకి వెళ్లిన చంద్రయాన్3 ఇక మూన్ దిశగా తన జర్నీ మొదలుపెట్టినట్లు ఇస్రో పేర్కొన్నది. స్పేస్‌క్రాఫ్ట్ హెల్త్ నార్మల్‌గా ఉన్నట్లు ఇస్రో ట్వీట్ చేసింది.

మరోవైపు చంద్రయాన్ కక్ష్యలోకి ప్రవేశించగానే కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.. ఇస్రో చీఫ్‌కు కంగ్రాట్స్ తెలిపారు. ఇద్దరూ చంద్రయాన్ నమోనాను ప్రదర్శించారు. ఈ ప్రయోగం

..మిగతా 2 లో



### గిరిజన బంధు ఏమైంది..?

- తెలంగాణ అనకొండా ముఖ్యమంత్రి
- మాజీ మంత్రి రవీంద్ర నాయక్

2 లో

### కేసీఆర్ బీసీల ద్రోహి

- ఆయన డీఎన్ఏ లోనే బీసీ వ్యతిరేకత
- ముగ్గురు బీసీ మంత్రులు కేసీఆర్ కోతులు
- బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శలు

2 లో

### దేశ ఎదుగుదలలో ప్రవాస భారతీయుల పాత్ర కీలకం




- జన్మభూమిపై ప్రవాసీయులు చూపిస్తున్న ప్రేమ, గౌరవం అద్భుతం
- సేవా రంగంలోనూ భారత్ సత్తాచాటుతోంది
- ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఏటా 3 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2 లో

### రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

#### మొత్తం 31 మంది ఐఏఎస్‌లకు స్థాన చలనం




**హైదరాబాద్- విశాలభారతి:**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. అదేవిధంగా వెయిటింగ్‌లో ఉన్న పలువురు ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు కూడా ఇచ్చింది. మొత్తం 31 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగులను కేటాయించారు. సీనియర్ ఐఏఎస్ అధికారి శశాంక్ గోయల్‌ను

..మిగతా 2 లో



### సుఖేష్‌కు లీగల్ నోటీసులు పంపించిన కేటీఆర్

- బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే
- బేషరతుగా తనపై ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలి
- భవిష్యత్‌లో తనపై తప్పుడు ప్రచారం చేయొద్దు

**హైరాబాద్ - విశాలభారతి:**

ఢిల్లీ మద్యం కేసు నిందితుడు సుఖేష్ చంద్రశేఖర్‌కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై తప్పుడు విషయాలతో కేంద్రానికి, సీబీఐకి ఫిర్యాదు చేశాడని కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. బహిరంగ క్షమాపణ చెప్పాలని, బేషరతుగా తనపై ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని సుఖేష్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో తనపై తప్పుడు ప్రచారం

..మిగతా 2 లో





# దేశ ఎదుగుదలలో ప్రవాస భారతీయుల పాత్ర కీలకం

- జన్మభూమిపై ప్రవాసీయులు చూపిస్తున్న ప్రేమ, గౌరవం అద్భుతం
- సేవా రంగంలోనూ భారత్ సత్తాచాటుతోంది
- ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఏటా 3 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ విశాలభారతి:** దేశ ఎదుగుదలలో ప్రవాస భారతీయుల పాత్ర కీలకం పోషిస్తున్నారని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగాలకోసం జన్మభూమిని, మాతృదేశాన్ని వదిలి వచ్చినా..మన దేశ అభివృద్ధి గురించి ప్రవాసీయులు చేస్తున్న ఆలోచనలు తమలో స్ఫూర్తి రగిలిస్తాయని అన్నారు. అధికారిక పర్యటన కోసం న్యూయార్క్ కు చేరుకున్న సందర్భంగా.గురువారం సాయంత్రం అమెరికాలోని భారత కాన్సుల్ జనరల్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రవాసీ భారతీయులతో కిషన్ రెడ్డి ఆత్మీయంగా సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..భారతదేశం నేడు సాధిస్తున్న విజయాల్లో, ప్రపంచ ఫార్మారంగ రాజధానిగా, ఫ్యాక్టరీ ఆఫ్ ద వరల్డ్ గా ఎదుగుతున్న క్రమంలో దేశ యువతతోపాటు, ప్రవాస భారతీయులు పోషిస్తున్న పాత్ర కీలకమని ఆయన అన్నారు. ఖండాతరాలు దాటి వచ్చినా.. జన్మభూమిపై ప్రవాసీయులు చూపిస్తున్న ప్రేమ, గౌరవం అద్భుతమన్నారు.అమెరికా గడ్డపై ప్రతి భారతీయుడు మన దేశపు రాజదూత (అంబాసిడర్) గా.. దేశ గౌరవాన్ని కాపాడేలా వ్యవహరిస్తున్నారని కిషన్ రెడ్డి ప్రశంసించారు. మీ కారణంగా భారతదేశ గౌరవం పదింతలైందని ప్రవాసీయులతో ఆయన అన్నారు. సేవల రంగంలోనూ భారత్ సత్తా చాటుతోందన్నారు. స్టార్టప్ లకు ప్రోత్సాహం, కారణంగా ప్రపంచ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్ ను భారతదేశ నిర్మించుకుందన్నారు. ఇందులో 85వేల స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. దేశంలో 100కు పైగా యూనికార్న్స్ ఉన్నాయని, వీటి విలువ 350 బిలియన్ డాలర్లకు పైమాటే అని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ప్రపంచమంతా ఇవాళ ఆర్థికమాంద్యం ప్రభావంలో ఉంటే.. భారతదేశం మాత్రం దీని కోరల్లో చిక్కుకోకుండా స్థిరమైన అభివృద్ధితో ముందుకెళ్తోందన్నారు. ఇది కేవలం ప్రధాని నరేంద్రమోదీ సర్కారు అవలంబిస్తున్న విధానాల కారణంగానే.. భారతదేశం కరోనా సమయంలోనూ స్థిరంగా ఉందన్నారు. ప్రపంచ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిన భారతదేశానికి.. ఏటా 3 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు భారతదేశానికి వస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. 201415లో ఉన్న విదేశీ మారక నిల్వలు (45.15 బిలియన్ డాలర్లు)తో పోలిస్తే.. మే, 2023 నాటికి దేశంలో 600 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలున్న విషయాన్ని కేంద్రమంత్రి గుర్తుచేశారు. 202223లో వాణిజ్య, సేవల ఎగుమతుల విలువ 750 మిలియన్ డాలర్లు దాటిన విషయాన్నీ కిషన్ రెడ్డి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో న్యూయార్క్ లో భారత కాన్సుల్ జనరల్ రణధీర్ జైస్వాల్, డిప్యూటీ కాన్సుల్ డాక్టర్ వరుణ్ జెఫ్, భారత టూరిజం డీజీ మనీషాతోపాటుగా పలువురు భారత ప్రభుత్వ అధికారులు, పెద్దసంఖ్యలో ప్రవాసీయులు పాల్గొన్నారు.




# గిరిజన బంధు ఏమైంది..?

- తెలంగాణ అనకొండా ముఖ్యమంత్రి
- మాజీ మంత్రి రవీంద్ర నాయక్

**హైదరాబాద్ విశాలభారతి:** కేసీఆర్ గిరిజనులకు ఇస్తామన్న 'గిరిజన బంధు' ఏమైందని మంత్రి రవీంద్ర నాయక్ ప్రశ్నించారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజన బతుకులు దుర్భరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తొమ్మిదేండ్లవుతున్నా పది శాతం గిరిజన రిజర్వేషన్ అమలు కాలేదని ఫైరయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖతర్నాక్ మనిషి అని, తన మనువడిని కూడా అందరికీ పరిచయం చేసుకున్నాడని చురకలంటించారు. తెలంగాణకు అనకొండలా కేసీఆర్ మారారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీల నిధులను కేసీఆర్ దారి మళ్లిస్తున్నారని విమర్శలు చేశారు. రాష్ట్రంలో గిరిజన కార్పొరేషన్లు పనిచేస్తున్నాయా లేదా అనే అంశంపై శ్వేతపత్రం రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికార ప్రతినిధి విఠల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అన్యాయం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. జర్నలిస్టులకు సంభందించిన 70 ఎకరాల భూమిని ఇవ్వకుండా ప్రభుత్వం కొట్టేయాలని చూస్తోందని ఫైరయ్యారు. జర్నలిస్టులకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా ఆ భూములను జర్నలిస్టులకు అలాట్ మెంట్ చేయలేదన్నారు. జర్నలిస్టులు ఈనెల 18న చేస్తున్న ధర్నాకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. జర్నలిస్టులకు న్యాయం చేయకుంటే పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.



# కేసీఆర్ బీసీల ద్రోహి

- ఆయన డీఎన్ఏ లోనే బీసీ వ్యతిరేకత
- ముగ్గురు బీసీ మంత్రులు కేసీఆర్ కోతులు
- వాళ్లకు అసలు చీము నెత్తురు లేదు
- బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శలు

**హైదరాబాద్ విశాలభారతి :** ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల ద్రోహి అని, ఆయన డీఎన్ఏ లోనే బీసీ వ్యతిరేకత ఉందని బీజేపీ నేత, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. శుక్రవారం బీసీ ఘోష పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ బీసీల మీద కక్ష పెంచుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బీసీలను అష్ట దిగ్బంధనం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో 15 లక్షల బీసీ కుటుంబాలు అత్యంత పేదరికంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బీజేపీ ఓబీసీ సమ్మేళనానికి భయపడే సీఎం కేసీఆర్ బీసీలకు లక్ష బిక్ష అనే పథకం పెట్టారన్నారు. ఈ లక్ష భిక్ష ప్రోగ్రాం పూర్తి కావాలి అంటే వందేళ్లు కావాలని విమర్శించారు. ముగ్గురు బీసీ మంత్రులు కేసీఆర్ కోతులని విమర్శించారు. మిగతా మంత్రులకన్నా కేసీఆర్ కు వీళ్ళే ముందు డబ్బా కొడతారని, వాళ్లకు అసలు చీము నెత్తురు లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# కేసీఆర్‌ను విమర్శిస్తే.. సూర్యుడి మీద ఉమ్మేసినట్టే

- రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయటపడ్డది
- కాంగ్రెస్ నేతలపై ఊరురా రైతులు తిరగబడుతున్నరు
- ఆరు గంటల కరెంట్ ఓ అబద్ధం అని నాటి పత్రికలు రాయలేదా?
- కాంగ్రెస్‌పై హరీశ్‌రావు ధ్వజం



**హైదరాబాద్‌విశాలభారతి:** రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలపై రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. విద్యుత్ విషయంలో కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తే.. సూర్యుడి మీద ఉమ్మేసినట్టే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం ఏంటో ఇవాళ తెలిసిపోయింది. రేవంత్ రెడ్డి 3 గంటల కరెంట్ చాలు అంటారు. ఉచిత కరెంట్‌కు సోనియాగాంధీ వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సుజాత చెప్తారు. రైతులకు 8 గంటల కరెంట్ చాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బోరుబావుల వద్ద మీటర్లు పెడుతామని మరో అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ రోజు రైతు వ్యతిరేక వైఖరిని కాంగ్రెస్ బయటపెట్టుకుంది. కాంగ్రెస్ నేతలు తమకున్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచి ప్రజాగ్రహానికి గురయ్యారు. కాంగ్రెస్ నేతలపై ఊరురా రైతులు తిరగబడుతున్నారు. చేసేదేమీ లేక కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తున్నారు. విద్యుత్ విషయంలో కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని విమర్శిస్తే సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. ఈ దేశంలో నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గంటలు కూడా రైతులకు కరెంట్ ఇవ్వలేదు. ఆరు గంటల కరెంట్ ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో.. ఆరు గంటల కరెంట్ ఓ అబద్ధం అని నాటి ప్రముఖ పత్రికలు రాశాయి. రైతులకు ఏడు గంటల కరెంట్ కూడా ఇవ్వలేమని నాటి ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్లు ఇచ్చిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు మరిచిపోయారు. వ్యవసాయానికి పగటిపూట రెండు గంటల కరెంట్ కూడా లేదని అప్పట్లో ఈ నేతలే ధర్నాలు చేసిన విషయం మరిచిపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మళ్లీ నాటి కాలాన్ని తీసుకువస్తామని ఆ పార్టీ నేతలు చెప్పకనే చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకుంటుందని హరీశ్‌రావు మండిపడ్డారు.

# అనాధలైన చిన్నారులకు "అన్నీ తానై" అక్కున చేర్చుకున్న కోమటిరెడ్డి

- తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పెద్దదిక్కుగా నిలిచిన ఎంపీ
- రూ.లక్ష ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.



**భువనగిరివిశాల భారతి:** తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారులను అన్నీ తానై అక్కున చేర్చుకున్నారు ఆపద్బాంధవుడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. నల్గొండ మండలంలోని పానగల్లు మిషన్ భగీరథ 35 ఎంఎల్డీ నీటి శుద్ధి కేంద్రంలో పని చేస్తున్న సింగం పుష్పలత తన నివాసంలో గురువారం (జులై 13) రాత్రి ఆత్మహత్య చేసుకొని మరణించింది. పుష్పలత భర్త మహేశ్ మిషన్ భగీరథలో ఆపరేటర్ గా పని చేస్తుండేవాడు. చాలీచాలని జీతంతో కుటుంబం పిల్లల్ని పోషించలేక మహేష్ ఏడాది క్రితం ఆత్మహత్య చేసుకొని మరణించాడు. మహేశ్ స్థానంలో పుష్పలతకు ఉద్యోగం వచ్చింది. కానీ తన ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇద్దరు పిల్లల్ని పోశించలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు పుష్పలత సూసైడ్ నోట్ లో పేర్కొంది. తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారు. ఈ విషయం తెలిసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుండె తరుక్కుపోయింది. శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పిల్లలను, కుటుంబసభ్యులను ఒదార్చి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. దయా హృదయంతో రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించారు. పుష్పలత పని చేస్తున్న జీవీపీఆర్ సంస్థ ప్రతినిధులను అక్కడకు పిలిపించారు. అనాధలైన పిల్లలకు తాను అండగా ఉంటానని, సంస్థ తరఫున పిల్లలకు చెరో రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంస్థ ఏర్పాటు చేసే సమయంలో భూమి అవసరమై.. మహేశ తన సొంత మూడు ఎకరాలు తీసుకుని అతని ఉద్యోగం ఇచ్చారనీ, దానికి కృతజ్ఞతగా పిల్లలకు జీవీపీఆర్ సంస్థ ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# జాబిల్లి కోసం చంద్రయాన్-3

మొదటిపేజీ తరువాయి

దేశానికి గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఇండియాను ఉన్నతస్థాయిలో నిలిపిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన థ్యాంక్స్ తెలిపారు.


**ప్రయోగం సాగుతుందిలా..**

- ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్‌తో కూడిన చంద్రయాన్3.. 24 రోజులు పుడమి చుట్టూ తిరుగుతుంది.
- ఆ తర్వాత క్రమంగా కక్ష్యను పెంచుతారు. తర్వాత చంద్రుడి దిశగా లూనార్ ట్రాన్స్‌ఫర్ ట్రాజెక్టరీలోకి చంద్రయాన్3ని పంపిస్తారు.
- చంద్రుడి గురుత్వాకర్షణ క్షేత్రంలోకి వ్యోమనౌక ప్రవేశించాక లూనార్ ఆర్బిట్ ఇన్సర్షన్ (ఎల్‌వోఐ) ప్రక్రియ జరుగుతుంది.
- ఈ ప్రక్రియలో నిర్దిష్టంగా ఇంజిన్‌ను మండించి చంద్రయాన్3 వేగాన్ని తగ్గిస్తారు. అప్పటినుంచి అది చందమామ కక్ష్యలో తిరుగుతుంది.
- చివరి దశలో చంద్రుడి చుట్టూ 100 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలోకి దీన్ని ప్రవేశపెడతారు.
- ఆగస్టు 23 లేదా 24న ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి.. ల్యాండర్, రోవర్‌తో కూడిన మాడ్యూల్ విడిపోతుంది. అది గంటకు 6 వేల కిలోమీటర్ల వేగంతో జాబిల్లి ఉపరితలం దిశగా దూసుకెళుతుంది.
- నాలుగు ఇంజిన్ల సాయంతో వేగాన్ని క్రమంగా తగ్గించుకుంటూ ల్యాండింగ్ అవుతుంది.
- ల్యాండర్.. చంద్రుడి దక్షిణ ధ్రువానికి చేరువలో సుమారు 70 డిగ్రీల దక్షిణ అక్షాంశం వద్ద దిగుతుంది.

**40 రోజులు ఎందుకంటే?**

చంద్రయాన్3 విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరినా.. చంద్రుడిని చేరాలంటే మాత్రం 40రోజులకుపైగా సమయం తీసుకుంటుంది. అదే అమెరికా గతంలో చేపట్టిన 'అపోలో 11' మాత్రం నాలుగు రోజుల్లోనే అక్కడికి చేరుకుంది. రష్యాకు ఒకటిన్నర రోజులే పట్టింది. మరి ఇస్రోకు నెలకు పైగా సమయం ఎందుకనే విషయంపై అనేక చర్చలు జరుగుతున్నాయి.

అయితే, భూమి నుంచి 3.84 లక్షల కి.మీ దూరంలో ఉన్న చంద్రుడి వద్దకు నేరుగా వెళ్తే.. స్వల్ప వ్యవధిలోనే చేరుకోవచ్చు. అందుకు శక్తిమంతమైన రాకెట్ కావాలి. దానికి భారీ మొత్తంలో ఇంధనం అవసరం అవుతుంది. ఇందుకోసం భారీ




రాకెట్‌ను వినియోగించాల్సి ఉంటుంది. 1969 జులై 16న అమెరికా చంద్రుడిపైకి 'అపోలో 11' ప్రయోగానికి 363 అడుగుల రాకెట్ వినియోగించింది. ప్రస్తుతం ఇస్రో వాడిన ఎల్‌వీఎం3 రాకెట్ ఎత్తు 142 అడుగులు మాత్రమే కావడం ఇక్కడ గమనించాలి.

భారీ రాకెట్ల ప్రయోగం అనేది అత్యంత ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. భారీ ప్రయోగాల కోసం అమెరికా శాటర్న్ వీ రాకెట్‌లను 1967 నుంచి 1973 వరకు పలుసార్లు వినియోగించింది. అది గంటకు 39వేల కి.మీ వేగంతో ప్రయాణించగలవు. 'అపోలో 11' రాకెట్.. నాలుగు రోజుల్లో చంద్రుడి వద్దకు చేరుకోగా.. అంతకుముందు వెళ్లిన అపోలో 8 కేవలం 69 గంటల్లోనే చంద్రున్ని చేరుకుంది. ఇక 1959లో రష్యా చేపట్టిన లూనా2 వ్యోమనౌక కేవలం 34 గంటల్లో చంద్రుడిని చేరి ఔరా అనిపించింది. అయితే, 196473 మధ్యకాలంలో అమెరికా తన ఒక్కో ప్రాజెక్టుకు సుమారు 185 మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. కానీ.. ఇస్రో మాత్రం కేవలం రూ.615 కోట్లతోనే చంద్రయాన్ 3 ప్రాజెక్టుకు కేటాయించింది.

ఇన్ని సమీకరణల నేపథ్యంలో ప్రాజెక్టుకు అయ్యే వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇస్రో.. భిన్నమైన మార్గాన్ని ఎంచుకొంది. భూమి గురుత్వాకర్షణ సాయంతో చంద్రుడివైపు పయనించే విధానాన్ని ఇస్రో అనుసరిస్తోంది. ఈ క్రమంలో తొలుత చంద్రయాన్3ని రాకెట్ ద్వారా భూమి చుట్టూ ఉన్న 170X 36,500 కిలోమీటర్ల దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడుతోంది. భూమి చుట్టూ 24 రోజులపాటు చక్కర్లు కొడుతూనే చంద్రయాన్3.. క్రమంగా తన కక్ష్యను పెంచుకుంటూపోతుంది. అలా చివరకు చంద్రుడి గురుత్వాకర్షణ క్షేత్రంలోకి చేరుకుంటుంది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయేందుకు దాదాపు 40రోజుల సమయం పడుతది.



## ప్రపంచ పటంలో గర్వించదగిన స్థానం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్

**చంద్రయాన్-3 విజయవంతంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలను సీఎం జగన్ అభినందించారు. మన శాస్త్రవేత్తలు ప్రపంచ పటంలో గర్వించదగిన స్థానం సాధించారని కొనియాడారు. అంతరిక్ష యాత్రలో చంద్రయాన్-3 విజయవంతం కావాలని ఆకాంక్షించారు.**

# సుఖేష్‌కు లీగల్ నోటీసులు పంపించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

చేయొద్దని కేటీఆర్ సూచించారు. ఓ నేరగాడు, మోసగాడు అయిన సుఖేష్ అనే వ్యక్తి తనపై మతిలేని ఆరోపణలు చేశాడని మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా వెల్లడించిన విషయం తెలిసిందే.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

మొదటిపేజీ తరువాయి

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్‌గా నియమించారు. శైలజా రామయ్యర్ ను యువజన సర్వీసులు, పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శిగా.. ఆయుష్ డైరెక్టర్‌గా దాసరి హరిచందన, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య లను నియమించారు. ఇక తెలంగాణ స్టేట్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, భద్రాచలం ఐటీడీఏ పీవోగా ప్రతీక్ జైన్, సెర్ప్ సీఈవోగా పాట్రు గౌతమ్, గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శిగా నవీన్ నికోలస్, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మంద మకరందు, ములుగు కలెక్టర్‌గా ఐలా త్రిపాఠి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా ముజమిల్ ఖాన్, ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శిగా కె. హరితను నియమించారు. హస్త కళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా అలగు వర్షిణి, క్రీడల డైరెక్టర్‌గా కొర్రా లక్ష్మి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్‌గా హైమావతి, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా కే నిఖిల, వ్యవసాయ శాఖ ఉప కార్యదర్శిగా సత్య శారదాదేవి, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్‌గా స్నేహ శబరిష్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ప్రియాంక ఆల, మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్‌గా వెంకటేశ్ ధోత్రే నియమితులయ్యారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న కే స్వర్ణలతను జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి బదిలీ చేశారు. అభిలాష అభినవ్‌ను ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్‌గా, కామారెడ్డి అదనపు కలెక్టర్‌గా మను చౌదరిని, టీఎస్ దివాకరను జగిత్యాల అదనపు కలెక్టర్‌గా, అనుదీప్ దురిశెట్టిని హైదరాబాద్ కలెక్టర్‌గా నియమించారు. నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్‌గా కుమార్ దీపక్, పెద్దపల్లి అదనపు కలెక్టర్‌గా చెక్క ప్రియాంక, కరీంనగర్ అదనపు కలెక్టర్‌గా జల్దా అరుణశ్రీ, సంగారెడ్డి అదనపు కలెక్టర్‌గా బడుగు చంద్రశేఖర్, రంగారెడ్డి అదనపు కలెక్టర్‌గా ప్రతిమా సింగ్, సిద్దిపేట అదనపు కలెక్టర్‌గా గరిమా అగర్వాల్ నియమితులయ్యారు.



# సిటీ స్టైల్ జిమ్ కు జాతీయస్థాయిలో రెండు బంగారు పథకాలు

**భద్రాచలం విశాలభారతి:** ఈ నెల 12 నుంచి 16 వరకు విజయనగరం జిల్లా రాజాం లో జరుగుతున్న జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు రెండు బంగారు పథకాలు వచ్చినట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు 83 కేజీల విభాగంలో (మాస్టర్ 4) మహమ్మద్ అబ్బాస్, బంగారు పతకం, 105 కేజీల విభాగంలో ( మాస్టర్ 4), గాలి రామ్మోహన్ రావు, బంగారు పతకం ,సాధించినట్లు తెలిపారు.గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ, కోచ్ జివి రామిరెడ్డి కఠోర శిక్షణ వలనే ఈ విజయం సాధించామని క్రీడాకారులు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు గతంలో జిల్లా,రాష్ట్ర, మరియు జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటినట్లు కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను, రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు, వి మల్లేష్, జిల్లా పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు, లాయర్ తిరుమలరావు,మరియు పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, మరియు సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు అభినందించడం జరిగింది.



## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- ఎమ్మెల్యే చిరుమర్తి**


**నకిరేకల్‌విశాలభారతి:**నకిరేకల్ పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు, వెజ్ మార్కెట్, శ్మశాన వాటిక, మోడ్రన్ దోబీ ఘాట్, 100 పడకల హాస్పిటల్, మెయిన్ సెంటర్ లో జంక్షన్ ఏర్పాటు, పలు కుల సంఘాల భవనాలను త్వరితగతిన ఏర్పాటు చేసి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులని ఆదేశించారు.వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కమిషనర్ బాలాజీ, ఈఈ సత్యనారాయణ, డిఈ మనోహర, ఎఈ గౌతమ్ తదితరులు ఉన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు..

- **బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి 'బి' టీం.**
- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**



**కాగజ్ నగర్‌విశాల భారతి:** బీఎస్పీ కార్యకర్తలను బెదిరిస్తూ, అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. కాగజ్ నగర్, సిర్పూర్ (టి) మండలంలో నిర్వహించిన బహుజన రాజ్యాధికార యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమి భయంతో తమ కార్యకర్తలను బిఆర్ఎస్ నేతలు బెదిరిస్తున్నారని అన్నారని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో కోనేరు కోనప్ప భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కేంద్రంలో బీజేపి రాష్ట్రంలో బిఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలు ఏకమై దేశ సంపదను దోచుకుంటున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రూ.100 కోట్లు ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి చెల్లించిందని ఈడీ కేసులు ఫైల్ చేసినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ముడుపులు తీసుకున్న ఢిల్లీ మంత్రి జైల్లో ఉంటే,ముడుపుల చెల్లించిన కవిత మాత్రం స్వేచ్ఛగా తిరుగుతుందని విమర్శించారు. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి 'బీ' టీమ్ అని మరోసారి నిరూపితమైందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తేడా లేదని మండిపడ్డారు. తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీఎస్పీనే అన్నారు. గతంలో కోనేరు కోనప్పను బీఎస్పీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే కోట్ల రూపాయలకు అమ్ముడుపోయి బీఆర్ఎస్‌లో చేరారని విమర్శించారు. కోనేరు కోనప్ప అక్రమంగా సంపాదించిన వేల కోట్లను ఓటర్లకు పంచి,ఎన్నికల్లో గెలవాలనే దుర్మార్గపు ఆలోచనతో ఉన్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో డబ్బులు పంచి ప్రజలను ఎక్కువసార్లు మభ్యపెట్టలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను దోపిడీని అక్రమాలను ప్రజల్లో ఎండగట్టి, వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిర్పూర్ (టి)లో రాజ్యాధికార యాత్ర కొనసాగింది. ఈ యాత్రలో నియోజకవర్గ ఇంచార్జి అర్షద్ హుస్సేన్,జిల్లా ఇంచార్జ్ సోయం చిన్నయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రవీణ్, జిల్లా కోశాధికారి నవీన్, షేక్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్పీ శివరాం రెడ్డి కి ఘనంగా సన్మానం

**చిట్యాలవిశాలభారతి:**నార్కట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి డిఎస్పీ గా పదోన్నతి పొందిన కొలను శివరాం రెడ్డి కి చిట్యాలలోని బిఎన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా అభినందన సన్మాన కార్యక్రమం ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ డిఎస్పీ నరసింహ రెడ్డి మాట్లాడుతూ నియమ నిబద్ధతతో పనిచేసిన శివరాం రెడ్డి డిఎస్పీ గా పదోన్నతి పొందటం సంతోషంగా ఉందని అన్నారు. ముమ్ముందు ఉన్నత పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై నార్కట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న మహేష్ కి స్వాగతం పలికారు. అనంతరం డిఎస్పీ గా శివరాం రెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సహకారం అందించారని మీ అందరి ఆదరాభిమానాలు మర్చిపోలేనని అందరినీ విడిచి వెళ్లడం బాధగా ఉందని అన్నారు. సీఐ లు పి. మహేష్, రాఘవ రావు, ఎస్ ఐ లు ఇ. రవికుమార్, డి.సైదాబాబు లు మాట్లాడుతూ శివరామిరెడ్డి తో కలిసి పని చేసిన అనుభవాలను పంచుకున్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ లు, కానిస్టేబుల్లు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం

- **బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు: సీపీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్**





**హైదరాబాద్ విశాల భారతి:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్ గారు ఈ రోజు రామన్నపేట మరియు చౌటుప్పల్ సర్కిల్ లోని పోలీసు స్టేషన్లను సందర్శించి రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా స్టేషన్ల కానిస్టేబుల్ మరియు ఇతర స్థాయిల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, 9 సంవత్సర కాలంలో రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అగ్రబాగాన నిలిచిందని అన్నారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. స్టేషన్కు వచ్చే ఇరువర్గాల ఫిర్యాదులను ఇరువురి వాదనల విన్నతర్వాత పారదర్శకంగా సమస్య పరిష్కరించాలని సూచించారు. చట్టాన్ని చేతిలో తీసుకునే హక్కు ఎవరికీ లేదని, వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. పోలీస్ స్టేషన్కు వస్తే న్యాయం జరుగుతుందని భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాచకొండ పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల కమిషనరేట్ పరిధిలో వివిధ రకాల నేరాల శాతం చాలా తగ్గిందని ఈ సందర్భంగా కమిషనర్ గుర్తు చేశారు. నేర దర్యాప్తులో సివిల్ మరియు ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలు మరియు సాంకేతిక విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా సరైన నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అటువంటి వాహన యాజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్ కి గానీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.

యాదాద్రి డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్, ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ, చౌటుప్పల్ ఏసిపి వై మొగులయ్య, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతా మో తిరామ్, ఎస్సై ఎం. లక్ష్మయ్య, వివిధ స్టేషన్లో సిఐలు, సర్కిల్ స్థాయి ఎస్సైలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ లో చేరికలు

- **ఎమ్మెల్యే చిరుమర్తి**

**కేతెపల్లి విశాలభారతి:**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు లో బిఆర్ ఎస్ పార్టీ లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామ పంచాయతీ రాయపురం గ్రామానికి చెందిన సుమారు 100 మంది వివిధ పార్టీల నాయకులు బొజ్జ అరవింద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే మార్గదర్శనీయమని పేర్కొన్నారు. సీఎం కెసిఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సంతోషముగా ఉన్నారన్నారు పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని మళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. జోజప్ప మేరీ స్టెల్లా వార్డు సభ్యులు, పసల ప్రేమ్ సాగర్ మాజీ ఉప సర్పంచ్, మాదాను లూర్దు కొండయ్య, సబీస్టెన్, పసల జోజప్ప, ప్రకాష్, మాదాను బాల కుమార్, పసల విజయ్, ఇన్నయ్య, పసల సుధారాణి తదితరులు పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గ్యాస్ లీకేజ్ ఘటనలో**

## మరో ముగ్గురు మృతి

**హైదరాబాద్,అక్షర శోధన:** దోమలగూడ గ్యాస్ లీకేజ్ ఘటనలో మరో ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో పద్మ, ధనలక్ష్మి, అభినవ్ శుక్రవారం ఉదయం మృతి చెందారు. దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని దోమలగూడ రోజ్ కాలనీలో ఈనెల 11న పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీకేజీ అయి మంటలు అంటుకోవడంతో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. అయితే గాయపడిన ధనలక్ష్మి కూతురు శరణ్య చికిత్స పొందుతూ ఈనెల 12న మృతి చెందింది. ఈరోజు తీవ్రంగా కాలిన గాయాలపాలైన పద్మ (53), ఆమె కూతురు ధనలక్ష్మి (28), ధనలక్ష్మి కుమారుడు అభినవ్ (7)లు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

# ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాన్ని అందజేసిన కార్మికులు

**దేవరుప్పల-విశాలభారతి:**



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సిఐటియు మండల అధ్యక్షులు బస్వ రామచంద్రు అధ్యక్షతన గ్రామ పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె తొమ్మిదవ రోజుకు చేరుకుంది.ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి మా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం త్రాగునీరు సరఫరా ఇతర పనుల్లో పాల్గొంటున్న వారికి కనీస వేతనాలు అమలు చేయాలని.. ఉద్యోగ భద్రతను కల్పించాలని.. జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు.కనీస వేతనం 25వేలు చెల్లించాలని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని కోరారు. పంచాయతీలలో అరకొర వేతనాలకు సేవలు అందిస్తున్న కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక మండల ఎంపిపి బస్వ సావిత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి సంగికరుణాకర్,ఉపాధ్యక్షులు గొడిశాల సోమయ్య,కొంగరి సుధాకర్,దరావత్ రమేశ్,సహాయ కార్యదర్శులు కారుపోతుల శంకర్,గుగులోతు రమేశ్,భాశిపాక ఎల్లయ్య,భాశిపాక లక్ష్మి,కోశాధికారి ఎడవెల్లి వెంకట్ రెడ్డి,సహాయ కోశాధికారి గణగాని ఉప్పలయ్య,శోషల్ మీడియా కో ఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ,కార్యవర్గ సభ్యులు ఉప్పుల ఐలయ్య,జోగు ఎల్లయ్య,జోగు కలమ్మ, బానోతు సైదులు, జాటోతు బుచ్చమ్మ,తదితర గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




## సెరికల్చర్ హార్టికల్చర్ శాఖల అధికారులతో సమావేశం

- **పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంత్రి ఎర్రబెల్లి**


**పాలకుర్తివిశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సెరికల్చర్ హార్టికల్చర్ శాఖల ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకాన్ని ఉపాధి హామీ పీఎంఎస్ కే వై 2.0 కింద అభివృద్ధి పరచడానికి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో రాష్ట్రంలోని డిఆర్డిఓలు డిహెచ్ఎస్ఓ లతో నిర్వహించిన వర్క్ షాప్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో కలిసి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఇద్దరు మంత్రులు మాట్లాడుతూ రానున్న కాలంలో ఉపాధి హామీ, ప్రధానమంత్రి కిసాన్ సంయోజన పథకం కింద పండ్ల తోటల పెంపకాన్ని అభివృద్ధి పరిచే అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రెండు శాఖల ముఖ్య కార్యదర్శులు, కమిషనర్లు సందీప్ కుమార్ సూల్తానియా, రఘునందన్ రావు, హనుమంత రావు, డి ఆర్ డి ఓ లు, డిహెచ్ఎస్ఓ లు, ఆయా శాఖల ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్లాంట్ ఏర్పాటుతో యువతకి ఉపాది అవకాశాలు

- **కంపెనీ ఏర్పాటు చేసుకోవడం వల్ల గొప్ప గొప్ప అవకాశాలు పొందవచ్చు**
- **ఐటిసి యాజమాన్యం సహాయ సహకారాలు ఎంతో అందించింది**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**



**బూర్గంపాడు విశాలభారతి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని భద్రాచలం పబ్లిక్ ప్లే గ్రౌండ్ నందు ఐటీసీ లిమిటెడ్ పిఎస్ పిడివారు భద్రాచలం యూనిటీ వద్ద కాగితం మరియు కాగితం బోర్డు కెపాసిటీని పెంచడానికి ప్రతిపాదిత మిల్లు విస్తీర్ణ ప్రణాళిక పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఎవరి అభిప్రాయం వారు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు, బాధ్యతగా మన ప్రాంతంలో ఉన్న కంపెనీని విస్తరించడంలో భాగంగా అనేకమైనటువంటి లాభాలు నేను చెప్పేది ఒక రైతుగా వ్యక్తిగతంగా చెప్పడం జరిగింది అన్నారు, కంపెనీ ఏర్పాటు చేసుకోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు, కుటుంబాలు ఉపాధి పొందుతాయని ఆయన గుర్తు చేశారు, పర్యావరణం కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పర్యావరణ పరిరక్షణ కోసం హరితహారం కార్యక్రమాల్లో భాగంగా భారీ ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని ఆయన అన్నారు,గత సంవత్సరం ఐటీసీ ద్వారా వరదలు వచ్చినప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా యాజమాన్యం సహాయ సహకారాలు అందించిందని ఆయన గుర్తు చేశారు, యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అని ఆయన అన్నారు, ఇక్కడ కంపెనీ ఏర్పాటు చేసుకోవడం వల్ల గొప్ప గొప్ప అవకాశాలు పొందవచ్చు అని అన్నారు, వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ నాయకత్వంలో పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చెందుతున్నదని ఆయన అన్నారు, కంపెనీ వందకు వందశాతం విస్తరణ జరగాలన్నారు, ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు ఇవ్వాలన్నారు.



## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఉచిత శిక్షణ

**మణుగూరువిశాలభారతి:** తమ విజ్ఞప్తిని మన్నించి సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఉచిత మెడికల్ యంవిటిసి శిక్షణకు ఆయా విభాగాల అధిపతులకు సింగరేణి ఉన్నతాధికారులు తగు ఆదేశాలు జారీ చేయటం పట్ల సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) మణుగూరు బ్రాంచ్ కమిటీ నాయకులు అంగోత్ మంగీలాల్ హర్షం వ్యక్తం చేశారు, 1ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఇంతకుముందే సింగరేణి ఉన్నత అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు సింగరేణి వ్యాప్తంగా పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డు లకు ఉచిత మెడికల్ యంవిటిసి సర్క్యులర్ జారీ చేయటం పట్ల హర్షం వ్యక్తం చేటుతోపాటు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే కరోనాతో చనిపోయిన బొల్లం శ్రీకాంత్ కుటుంబానికి 15 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించడం పట్ల కూడా సింగరేణి యాజమాన్యానికి వారు ధన్యవాదాలు తెలిపారు, అనారోగ్యంతో మృతి చెందిన బుర్ర శ్రీనివాస్ కుటుంబానికి కూడా మానవతా దృక్పథంతో ఆర్థిక సహకారం అందించాలని వారు కోరారు,అదేవిధంగా సింగరేణి వ్యాప్తంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు ఒకే యూనిఫామ్ అమలు చేయాలని, సెక్యూరిటీ డిపాజిట్లు లేకుండా చూడాలని, యూనిఫామ్ ఇతర సామాగ్రి సింగరేణి యాజమాన్యమే ఉచితంగా ఇవ్వాలని జంగిల్ ప్రాంతంలో సంస్థ ఆస్తులను కాపాడుతున్న గార్డులకు రక్షణ కల్పించాలని వర్షాకాలంలో అన్ని ప్రాంతాలలో షెల్టర్లతో పాటు విద్యుత్ సౌకర్యం ఫ్యాన్ ఏర్పాటు, ఈ ఎస్ ఐ వైద్య సౌకర్యం అందజేయాలని, విధి నిర్వహణలో గార్డులు గాయాలు పాలైతే వారు కోలుకుని విధులకు వచ్చేవరకు వైద్యంతో పాటు వేతనాలు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కేటాయించాలనికోరారు, ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు బి నరేష్, రాజేష్, సుధాకర్, రాజేంద్రప్రసాద్, వీరబాబు, నారాయణ, సురేష్ బాబు, వెంకటేష్, వీరయ్య, శ్రీను, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## బి.ఎస్.రావుకు నివాళులు అర్పించిన ఉపాధ్యాయలు

**నిజామాబాద్ బ్యూరో- విశాలభారతి:**

శ్రీ చైతన్య పాఠశాల విద్యాసంస్థల వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ రావు గురువారం రాత్రి కన్నుమూశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నిజామాబాద్ జిల్లా లోని వినాయక నగర్ లో గల శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ టు లో ప్రిన్సిపల్ ఎలీషా, డాక్టర్ బి.ఎస్.రావుకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో 321 జూనియర్ కాలేజీలు, 322 టెక్నో కాలేజీలతో పాటు, 107 సిలబస్ ఈ పాఠశాలు డాక్టర్ బి.ఎస్. రావు స్థాపించారని తెలిపారు. ఎంసెట్ పరీక్షల్లో అధిక శాతం ఉత్తీర్ణ సాధించి కేరాఫ్ అడ్రస్ గా శ్రీ చైతన్య పాఠశాలను అని పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలకు సెలవు దినం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంటాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- ఔట అధ్యక్షులు ప్రొఫెసర్ బి మనోహర్.
- కాంట్రాక్ట్ అధ్యాపకులకు మద్దతు ప్రకటించిన ఔట.

**ఓయూ,విశాల భారతి:** విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా బోధిస్తూ అడ్మినిస్ట్రేటివ్ విధుల్లో సైతం సమానంగా సేవలు అందిస్తున్నారని ఔట అధ్యక్షులు ప్రొఫెసర్ బి మనోహర్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కాంటాక్ట్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఓయూలోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఔట పూర్తి మద్దతు ప్రకటించింది. అనంతరం మనోహర్ మాట్లాడుతూ కాంటాక్ట్ అధ్యాపకులు లేకుండా విశ్వవిద్యాలయాలు నడవలేని పరిస్థితి ఉందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. జే యల్, డిఎల్, పాలిటెక్నిక్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసిన విధంగా విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అన్ని క్వాలిఫికేషన్ ఉండి నోటిఫికేషన్ ద్వారానే నియమించబడి అనేక సంవత్సరాలుగా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నందున వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలన్నారు. ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, డాక్టర్ జి శ్రీనివాసరావు, డాక్టర్ గంగాధర్ మద్దతు ప్రకటించి మాట్లాడారు. జెఎసి ప్రతినిధులు డాక్టర్ వేల్పుల కుమార్, తాళ్లపల్లి వెంకటేశం, డాక్టర్ ఈ ఉపేందర్ రావు మాట్లాడుతూ రెగరలైజేషన్ కోసం వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టామని దానిలో భాగంగా ఈనెల 15న ఐయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ముట్టడి, 19న తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో వంటావార్పు, 21న గన్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలి

**గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్**

**శాలిగౌరారంవిశాలభారతి:** శాలిగౌరారం మండల కేంద్రంలోని తొమ్మిదవ రోజు గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడి గ్రామ పంచాయతీ కార్మిక జేఏసీ నాయకులను చర్చలకు పిలిచి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు.



## గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి**

**గరిడేపల్లివిశాలభారతి:** గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరిచాలని గరిడేపల్లి మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంల ఎదురుగా గ్రామపంచాయతీ కార్మికుల నిర్వహిస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు మురుగు కాలువలు, చెత్త చెదారం అంత గుట్టలు గుట్టలుగా పేరుకుపోతుందని అన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ,ఆలోపు పి.ఆర్ జీవో 60 ప్రకారం 19000 కనీసం వేతనాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ ,కాంగ్రెస్ మండల నాయకులు సీతారాం రెడ్డి , గానుగుబండ ఎంపిటిసి పరమేష్, రాయినిగుడెం ఎంపిటిసి సందీప్, చాంద్ ,మండల యూత్ అధ్యక్షుడు కృష్ణప్రసాద్ ,బహుజన పార్టీ మండల నాయకులు పిట్ట బాబు, జిలకర రామస్వామి, గోపి, రవి, రమేష్, సైదులు, సీతమ్మ, నరసింహారెడ్డి, శీను ,లింగమ్మ, వెంకన్న ,మైసయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరారవు**



**పినపాక విశాలభారతి:** పినపాక మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఏడుల్ల బయ్యారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కాటిబోయిన నాగేశ్వరారవు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే పినపాక నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయటానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.పినపాక మండలం లో గత 5 రోజులుగా గడప గడపకు కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్,హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లను దుగినేపల్లి, టి కొత్తగూడెం,బయ్యారం, గ్రామ పంచాయితీలలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల పట్ల ఆదరణ కనబరుస్తున్నారని తెలిపారు. వీటితో పాటు గ్రామలలో స్థానిక సమస్యలు ముఖ్యంగా వీధి లైట్లు ,డ్రైనేజ్ సమస్య, మంచినీరు,ఆరోగ్య సమస్యలు తీవ్రంగా వున్నాయని ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చారని తెలియ చేశారు. ఈ సమస్యలన్నీ యుద్ధ ప్రాతిపథికన పరిష్కరించాలని పత్రికా ముఖంగా వారు డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో బీరం నియోజక వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, మణుగూరు మండల ప్రెసిడెంట్ పిరినాకి నవీన్, పినపాక మహిళా మండల అధ్యక్షురాలు పాయం సమ్మక్క, పినపాక నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు కొర్స ఆనంద్, మండల ఉపాధ్యక్షుడు కొంబత్తిని శ్రీను, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్,పోకల కేశవ్, యాలం బుచ్చిబాబు, సున్నం హనుమంత్ రావు, కొమరం రమేష్, జక్కా వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సత్యనారాయణ, ఎస్కే లతీఫ్,మన్నెం శ్రీనివాస రావు,కుమ్మరి కుంట్ల భరత్,రాయల వినయ్, కాసిబోయిన అనిల్, గొల్ల శ్యామ్, యాకుబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమై పనిచేయాలి

- సీపీ డి ఎస్ చౌహాన్
- శాంతి భద్రతల పరిరక్షణకు అన్నిచర్యలు తీసుకుంటున్నాం
- బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు
- రామన్నపేట,చౌటుప్పల్ పోలీస్ స్టేషన్లని సందర్శించిన
- సీపీ డి ఎస్ చౌహాన్ ఐపిఎస్





**యాదాద్రి భువనగిరివిశాలభారతి:** పోలీసులు ప్రజలతో మమేకమై పని చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఐపిఎస్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ డిఎస్ చౌహాన్ రామన్నపేట మరియు చౌటుప్పల్ సర్కిల్ లోని పోలీసు స్టేషన్లను సందర్శించి రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా స్టేషన్ల కానిస్టేబుల్ మరియు ఇతర స్థాయిల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని, 9 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అగ్రగాన నిలిచిందని అన్నారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. స్టేషన్ కి వచ్చే ఇరువర్గాల ఫిర్యాదులను ఇరువురి వాదనల విన్న తర్వాత పారదర్శకంగా సమస్య పరిష్కరించాలని సూచించారు. చట్టాన్ని చేతిలో తీసుకునే హక్కు ఎవరికీ లేదని, వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. పోలీస్ స్టేషన్ కి వస్తే న్యాయం జరుగుతుందనే భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. రాచకొండ పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల కమిషనరేట్ పరిధిలో వివిధ రకాల నేరాల శాతం చాలా తగ్గిందని ఈ సందర్భంగా కమిషనర్ గుర్తు చేశారు. నేర దర్యాప్తులో సివిల్ మరియు ట్రాఫిక్ వంటి అన్ని విభాగాలు మరియు సాంకేతిక విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా సరైన నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అటువంటి వాహన యాజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల చేతిలో హింసను, నిరాదరణ ఎదుర్కొంటూ పోలీస్ స్టేషన్ కు స్వయంగా రాలేని బాధితులు రాచకొండ వాట్సాప్ కంట్రోల్ రూమ్ 8712662111 నంబర్ కి గానీ, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించి బాధితులకు సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. యాదాద్రి డిసిపి ఎం.రాజేష్ చంద్ర ఐపిఎస్, ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ, చౌటుప్పల్ ఏసిపి వై మొగులయ్య, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతా మోతి రామ్,ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, వివిధ స్టేషన్ల సిఐలు, సర్కిల్ స్థాయి ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## సమగ్ర గ్రామీణ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే భగత్ కుమార్
- గుర్రంపోడులో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం
- పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే
- 20 లక్షలతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం

**గుర్రంపోడువిశాలభారతి:** సమగ్ర గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్ కుమార్ అన్నారు. గుర్రంపోడు మండలం మక్కపల్లి గ్రామంలో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే భగత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలపరిధి లోని పార్లపల్లి, కొత్తగూడెం గ్రామాలలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. గ్రామ సమస్యల సత్వర పరిష్కారం, గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల తో కలిసి గ్రామంలో వీధి వీధి వాడ వాడ కలియ తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరగా ఆర్ డబ్లు ఎస్ ఏఈ తో మాట్లాడి గ్రామంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో ప్రజల అవసరాల కొరకు నీటి సమస్య పరిష్కారానికి 7 హెచ్ పీ మోటర్ ను మంజూరు చేసారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం విద్యార్థిని, విద్యార్థులకు సరిగా అందుతున్నాదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతే గ్రామాలు అభివృద్ధి చెందాయని గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామపంచాయతీకి 30 నుంచి 50 లక్షల రూ.లని మంజూరు చేసినట్లు తెలిపారు.


గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. వ్యవసాయా నికి మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొంద పెట్టాలన్నారు. అనంతరం జూనూతల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మారుపాక యేసుబు, బొమ్ము యాదయ్య, మారేపాక పెద్ద ఈదయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం నూతల గ్రామానికి చెందిన శ్రీరాములు కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 1లక్ష రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, పిఎసిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న,మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు, సర్పంచ్ బాల్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీ దోటి చంద్రమౌళి సర్పంచ్ లు ,చాడ చక్రవర్తి, జక్కల భాస్కర్, కేసాని యాదగిరి రెడ్డి, సల్వాది నగేష్, పోలే రామచంద్రం జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, మాజి ఎంపీటీసీలు కేసాని వెంకట్ రెడ్డీ, రొంటి మల్లయ్య ,మండల సీనియర్ నాయకులు తరి వెంకటయ్య, భాషాపాక యాదయ్య, కమల రాములు, వలిశెట్టి మధు కార్యదర్శి పోలే చక్రవర్తి, యువజన అధ్యక్షులు కుప్ప పృధ్వి రాజు, రైతు సంఘం అధ్యక్షులు తెలుకుంట్ల కురుమారెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

**మణుగూరువిశాలభారతి:** మణుగూరు మండలం లోని ప్రయివేటు పాఠశాలల ఫీజుల దోపిడి పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు తహసీల్దార్, విద్యాశాఖ అధికారులకు సామాజిక కార్యకర్త లాయర్ కర్నే రవి వినతి పత్రాన్ని అందజేశారు.పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పుట్టగొడుగుల్లా విస్తరించిన ప్రైవేటు పాఠశాలలో దోపిడీని అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారాన్ని తగ్గించాలని సామాజిక కార్యకర్త కర్నే రవి శుక్రవారం మణుగూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ముత్యం రమేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు మండలం లోని ప్రయివేటు పాఠశాలల యజమానులను సమాచారం హక్కు చట్టం ప్రకారం అడుగగా ఫస్ట్ క్లాస్ కి 700 రూపాయలు,1000 రూపాయలు వసూలు చేస్తున్నాము అని చెప్తున్నారు అన్నారు కానీ ఎల్కేజీ కి ఫీజు రూ 23,000 / రూపాయల వరకు వసూలు చేస్తున్నారు అని అన్నారు ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి అని విద్యార్థుల తల్లిదండ్రుల పై భారాన్ని తగ్గించాలని తెలిపారు.విద్యార్థులు తల్లిదండ్రుల పై ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం మోపుతున్న ఫీజుల భారాన్ని తెలియజేశారు ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు స్కూలు యూనిఫారం నోటు పుస్తకాలు షూస్ ఇతరత్రా పేరిట అధిక మొత్తంలో డబ్బు వసూలు చేయడం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమైపోతున్నారన్నారు కావున కనీస మౌలిక వసతులు లేని ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నే రవి కోరారు


## కార్మికులకు అండగా జనసేన ఉంటుంది




**అనంతగిరి విశాలభారతి:** పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జనసేన మండల పార్టీ అధ్యక్షులు రేపాకుల నరేష్ డిమాండ్ చేశారు . శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పంచాయతీ కార్యదర్శులు జీతాలు పెంచాలని తదుపరి సమస్యలపై దీక్షలు చేస్తున్న విషయం విధితమే. ఈ మేరకు పంచాయతీ కార్మికులకు ఈనెల 16వ తేదీన జనసేన పార్టీ తరపున వారికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారి సమస్యల పై ప్రభుత్వం వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు వారికి సంఘీభావం తెలుపుతున్నట్లు కూడా ప్రకటించారు. జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టామని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నించే ప్రముఖ పార్టీ జనసేన అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో అవినీతి పాలనను అంతమొందించి నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న జనసేన పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతగిరి మండల వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని మండలంలో పార్టీ ఉనికిని చాటి ప్రజా సమస్యలపై పోరాడి అధికారంలోకి తెచ్చే విధంగా కృషి చేస్తానని నరేష్ తెలిపారు.

## సిపిఆర్ పై అవగాహన అవసరం

- ప్రమాదం జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించాలి
- మద్యం తాగి వాహనాలు నడపరాదు
- అదనపు యస్.పి






**నల్లగొండవిశాలభారతి:** రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడి ప్రాణ దాతలు కావాలని అడిషనల్ యస్.పి కె ఆర్.కే ప్రసాద్ అన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ నందు జిల్లా యస్.పి ఆదేశాల మేరకు పట్టణం లోని డ్రైవర్లు కు సి.పి.ఆర్ మరియు రోడ్డు భద్రత నియమాలు,ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి మాట్లాడుతూ రోడ్డు పై వాహనాలు నడిపే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వాహన దారులు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించి 108 అంబులెన్స్ కి గాని డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని, సకాలంలో దగ్గరలోని హాస్పటల్ కి తరలించి ప్రాణాలను కాపాడాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు అకస్మాత్తుగా గుండె పోటు వచ్చినప్పుడు ప్రథమ చికిత్స గా ప్రతి వాహన చోదకులు సి.పి.ఆర్ పైన అవగాహన ఉండాలని అన్నారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సి.పి. ఆర్ పైన మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణా ద్వారా అవగాహన పెంచుకొని కనీసం 10 మందికి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి వాహన చోదకులు వాహనాలు నడిపే క్రమంలో రోడ్డు భద్రత పైన అవగాహన ఉండాలని, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పని సరి కలిగి ఉండాలని సూచించారు. ఓవర్ స్పీడ్,హెల్మెట్ లేకుండా ప్రయాణ చేయరాదని,ట్రిపుల్ రైడింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం తప్పు అని మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి.ఐ శ్రీను, టి.టి. ఐ ఇంఛార్జి ఆర్. ఐ సంతోష్, ఎ ఎస్ఐ జహంగీర్, హెడ్ కానిస్టేబుల్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ పై రాజకీయ కుట్రలు

- నిబద్ధతతో పనిచేస్తున్న కమిషనర్ కి కాంగ్రెస్ పార్టీ మద్దతు.
- వంగేటి ప్రభాకర్ రెడ్డి.



**మేడిపల్లివిశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ పై రాజకీయ దురుద్దేశంతో నే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బి.ఆర్.ఎస్ నాయకులపై...మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు.పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ పై ఇటీవల జరుగుతున్న రాజకీయ కుట్రలపై స్పందించిన వంగేటి చట్టం పరిధిలో నిబద్ధతతో పనిచేస్తున్న కమీషనర్ కి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు.పార్కులను కాపాడటంలో కమీషనర్ వ్యవహరిస్తున్న తీరుపై వంగేటి హర్షం వ్యక్తం చేసారు.గతంలో కబ్జాకు గురైన ఎన్నో పార్కులను వెలికి తీసి కాపాడాలని అన్నారు.

# జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి సత్కారం

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి విశాలభారతి:** శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ , కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్,బీజేపీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో చాలా సమస్యలు ఉన్నాయని,ప్రస్తుత ప్రజా ప్రతినిదులు పట్టించుకోవటం లేదని,చాలా పనులు కూడా పెండింగ్ లో ఉన్నాయని వాటిని సత్వరమే తగు చర్యలు తీసుకుని పరిష్కరించాలని కోరడం జరిగింది.జోనల్ కమిషనర్ స్పందిస్తూ మీరు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యపై తగు చర్యలు తీసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి సత్కారం.**

గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ రాష్ట్ర కార్య



వర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లివిశాలభారతి:** శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శ్రీనివాస్ రెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ , కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్,బీజేపీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గం లో చాలా సమస్యలు ఉన్నాయని,ప్రస్తుత ప్రజా ప్రతినిదులు పట్టించుకోవటం లేదని,చాలా పనులు కూడా పెండింగ్ లో ఉన్నాయని వాటిని సత్వరమే తగు చర్యలు తీసుకుని పరిష్కరించాలని కోరడం జరిగింది.
జోనల్ కమిషనర్ స్పందిస్తూ మీరు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యపై తగు చర్యలు తీసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# సమాజం కోసం నిరంతరం పోరాటం చేస్తా

**ఓయూలో ఘనంగా వెంకటేష్ చౌహన్ జన్మదిన వేడుకలు**

**ఓయూ,విశాల భారతి:** గిరిజన సమాజం కోసం నిరంతరం పోరాటం చేస్తూ బాబాసాహెబ్ సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు వెళ్తానని గిరిజన శక్తి వ్యవస్థాపకులు, బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహన్ అన్నారు. గిరిజన శక్తి అధ్యక్షులు శరత్ నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ వెంకటేష్ చౌహన్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన వెంకటేష్ చౌహన్ ను శాలువతో ఘనంగా సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన శక్తి, బీఎస్పీ ప్రతినిధులు, విద్యార్థుల సమక్షంలో వెంకటేష్ చౌహన్ కేక్ కట్ చేసి మాట్లాడారు. ఎన్నో ఉద్యమాలకు పురుడు పోసిన ఓయూలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గిరిజన శక్తి ఉపాధ్యక్షులు రాజారాం నాయక్ తో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.



# జహీరాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడుగా పైడి గోపాల్ రెడ్డి నియామకం


**హైదరాబాద్విశాల భారతి:** తెలుగుదేశం పార్టీ జహీరాబాద్ పార్లమెంటు అధ్యక్షుడుగా పైడి గోపాల్ రెడ్డి(ఎల్లారెడ్డి నియోజకవర్గం) నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గోపాల్ రెడ్డికి నియామక ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అజ్మీరా రాజు నాయక్, జక్కలి ఐలయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వర్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.భిక్షపతి ముదిరాజ్, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు పొలంపల్లి అశోక్, చేవెళ్ల పార్లమెంటు అధ్యక్షుడు జి సుభాష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- వైద్యాధికారులు సమన్వయంతో కలసి పని చేయాలి
- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

**సూర్యాపేటవిశాలభారతి:** జిల్లాలో ఈ నెల 20 నుండి చేపట్టే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆసుపత్రులు, పాఠశాలలు అలాగే కళాశాలలో 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలని సూచించారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం సంవత్సరంలో రెండు విడతల్లో చేపట్టడం జరుగుతుందని ఈ పథకం 2016 నుండి అమలు లోకి వచ్చిందని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో తప్పక అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని అనుబంధ శాఖల అధికారులు, వైద్యాధికారులు సమన్వయంతో కలసి పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే 5 సంవత్సరాల పిల్లలకు వివిధ కారణాలతో టీకాలు వేయించకపోతే ఇంద్రధనస్సు కార్యక్రమంలో అట్టి పిల్లలను గుర్తించి టీకాలు వేయించాలన్నారు. అనంతరం నులిపురుగుల నివారణ స్టికర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డి ఎం హెచ్ ఓ డా.హర్షవర్ధన్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా.నిరంజన్ రెడ్డి, డి ఐ ఓ డా.వెంకటరమణ, పి.ఓ డా .సాహితీ, జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు అండగా ప్రభుత్వం

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

మోతెవిశాలభారతి: డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు అండ అని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రారంభం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి కెసీఆర్ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని సంకల్పంతో దేశంలో ఎక్కడ లేని విధంగా అద్భుతమైన ప్రణాళికలతో ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని చెప్పారు.ఒక వైపున అభివృద్ధి మరో వైపు పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాలుగు కోట్ల యాభై మూడు లక్షల అరవై వేల రూపాయలతో సుమారు అరవై మంది లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం చాల సంతోషకరమన్నారు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు గొప్పగా జీవించాలని లబ్ధిదారులను ఎమ్మెల్యే దీవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యం పి టి సి పగడాల విద్యావతి వెంకట్ రెడ్డి మండల అధ్యక్షులు శీలం సైదులు మాజీ యం పి పి అరె లింగారెడ్డి తహశీల్దార్ పి యాదగిరి యం పి డి ఒ వేంకటాచారి ఆర్ ఐ అజయ్ బి ఆర్ యస్ నాయకులు జిల్లా పల్లి ముత్తయ్య ఇండ్ల వెంకటేశం యన్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి..**

**అడవిదేవులపల్లివిశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా 50వేల గ్రామపంచాయతీ సిబ్బంది రెక్కలు ముక్కలు చేసుకుని గ్రామపంచాయతీలను శుభ్రం చేస్తున్నారని ప్రజల ఆరోగ్యం కాపాడుతుంటే ప్రభుత్వం వారి పట్ల వివక్ష చూపుతోందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. శుక్రవారం ఆయన కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందులందరిని పర్మినెంట్ చేయాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలి పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమస్ బేసిక్కు 19000/ల వేతనాలు చెల్లించాలని జీవో నెంబర్ 60 ప్రకారం స్వీకర్లకు రూ 15,600/లు పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్ బిల్ కలెక్టర్లు రూ 19,500/లు నిర్ణయించాలి. కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శిగా నియమించాలి. జీవో నెంబర్ 51 ని సవరించాలి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని పాత కేటగిరిలన్నీటిని యధావిధిగా కొనసాగించాలని తెలిపారు. వయసు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ 5 లక్షలు ఇవ్వాలి. సంవత్సరానికి మూడు జతల యూనిఫామ్, సరిపడ చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలి. వాటికి నగదు రూపంలో అలవెన్స్ గా చెల్లించాలి కార్మికులపై వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ ప్రతినిధులతో వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలి తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలి లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు గౌతమ్ రెడ్డి మండల నాయకులు జటంగి సైదులు, కుర్ర శివ నాయక్, హనుమంతు, సర్వయ్య, రంగా రాంబాబు, కోటి, రామాంజనేయులు, పాత్య ముని ,నాగ పాల్గొన్నారు



# మహిళా సాధికారికతకై ప్రభుత్వం కృషి చేస్తుంది

**కోదాడవిశాలభారతి:** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగ పురం గ్రామంలో సమభావన సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం సమభవన సంఘాల ద్వారా లోన్స్ ఇప్పించి వారి కుటుంబ పోషణలో కీలక పాత్ర వహించే విధంగా ప్రోత్సాహం అందిస్తుంది అని, శ్రీనిధి మరియు ముద్ర రుణాల ద్వారా ఆర్థికంగా స్థిరపడాలి అని సూచించారు.
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కోదాడ పట్టణంలో ఉత్తమ సేవలు అందించి సేవా పత్రమును పొందిన శ్రీరంగ పురం ఎస్ ఎల్ ఎఫ్ 1, మణికంఠ, అంగన్వాడీ టీచర్స్ కు ఆశ వర్కర్స్ కు, సమభావన సంఘం సభ్యలకు, మరియు మునిసిపల్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, వార్డ్ కౌన్సిలర్ కందుల కోటేశ్వర రావు, సి ఓ వెంకన్న, వార్డ్ ఆఫీసర్ వెంకట రమణ, చిత్తలూరి శివయ్య, పల్ల మమత, గుండు సునీత, ఎస్ కే కతిజా, ముదిగొండ అరుణ, బొలిశెట్టి వీరలక్ష్మీ, చుండూరు జానకి, ఆర్ పీ మాధవి, ఎస్ ఎల్ ఎఫ్ సభ్యులు, అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేయాలి

**మునగాల విశాలభారతి:** గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మునగాల మండలంలో జరుగుతున్న సమ్మె 9వ రోజు కెవిపిఎస్ పక్షాన సంఘీభావం మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 51 మూలంగా కార్మికులపై తీవ్రమైన పని భారం పడుతుందన్నారు. కార్మికులు విధుల్లో లేక గ్రామాలలో నెలకొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని సమ్మెపై ప్రభుత్వం చర్చలు జరిపి పరిష్కారం చేయాలని సర్పంచులు చేస్తున్న తీర్మానాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు. సమ్మెను విచ్చినం చేయడం కోసం రోజువారి కూలీలతో గ్రామాలలో పనులు చేపించే ఆలోచన మానుకోవాలన్నారు. మల్టీ పర్పస్ పని విధానంతో కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తెలిపారు గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పి ఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వెళ్ళండి పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూరి స్వరాజ్యం, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాగార్జున, కార్మికులు చంద్ర శేఖర్, పరశురాం, బజారు వెంకటయ్య, సైదమ్మ, నాగమ్మ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి న్యాయం జరగాలి

- దుకాణాలు పూర్తిగా కోల్పోయిన వారికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో దుకాణాలు కేటాయించాలి
- కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్



**సూర్యాపేటవిశాలభారతి:** సూర్యాపేట మెయిన్ రోడ్ లో వ్యాపారస్తులకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా బలవంతంగా దుకాణాలు ఖాళీ చేయించి నాలుగు సంవత్సరాలు అవుతున్నా, ఇంత వరకు పాక్షికంగా నష్టపోయిన వారికి నష్టపరిహారం గాని, పూర్తిగా కోల్పోయిన వారికి దుకాణాలు ఇవ్వకపోవడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. జూలై నెల 24 వ తేదిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పాత మున్సిపల్ ఆఫీస్ స్థలంలో కట్టిన కాంప్లెక్స్ ప్రారంభిస్తున్నారని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం జరుగుతుందని ఆయన అన్నారు. కావున ఇప్పటికైనా మెయిన్ రోడ్ విస్తరణలో దుకాణాలు కోల్పోయిన వారికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లోగాని, పాత మున్సిపల్ ఆఫీస్ స్థలంలో కట్టిన కాంప్లెక్స్ లో గాని దుకాణాలు కేటాయించాలని మరియు డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాక్షికంగా నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని కక్కిరేణి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



# కమీషనర్ ను కలిసిన దర్గా దయాకర్ రెడ్డి

**మేడిపల్లివిశాలభారతి:** పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ వంశికృష్ణను మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి. శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దర్గా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. పీర్జాదిగూడ నగరంలో జరుగుతున్న పలు పరిణామాలపై పూర్తి స్థాయిలో చర్చించి పార్టీ తరుపున కావాల్సిన మద్దతు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు.కమీషనర్ ను కలిసిన వారిలో బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దేశగొని శ్రీనివాస్ గౌడ్, బీఅర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పాశం రాజు యాదవ్,విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమాచారి,దుబ్బాక జైహిందు గౌడ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కౌంటర్లు ఓపెన్ చేసి బుక్స్ అమ్ముతున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం

**అధిక రేట్లు వసూలు చేస్తున్నరని స్కూల్ ముందు పేరెంట్స్ ఆందోళన..**

**నర్సింహులపేటవిశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం ప్రత్యేక కౌంటర్ ఓపెన్ చేసి మరీ అధిక ధరలకు బుక్స్ విక్రయిస్తున్నారని స్టూడెంట్ల పేరెంట్స్ స్కూల్ ముందు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని సెయింట్ మేరీ స్కూల్ యాజమాన్యం బుక్స్ విక్రయానికి ప్రత్యేకంగా స్కూల్ పక్కన రూం రెంట్ కు తీసుకొని అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.షాపును నెల రోజులు మాత్రమే నడిపి తరువాత ఎత్తివేయడం జరుగుతుందని బయట బుక్స్ కొంటె స్కూల్ కు ప్రవేశం ఉండదని బుక్స్ కొనాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారని సంబందిత ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్తే తమక సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నరని పేరెంట్స్ చెప్పారు. దీంతో పాటు స్కూల్ ఫీజుల విషయంలో కూడా నియంత్రణ లేదని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని జిల్లా ఆఫీసర్లు స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్కూల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



## నూతన కమిషనర్ ను సన్మానించిన యాదిరెడ్డి

**బొల్లారం మున్సిపాలిటీవిశాల భారతి:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సంగారెడ్డిని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వి.యాది రెడ్డి శుక్రవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. బొల్లారంలోనున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూడాలని కమిషనర్ ను ఆయన కోరారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కాళేశ్వరం జలాలను చూసి మురిసిపోతున్న రైతులు

**బాల్కొండవిశాలభారతి:** ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకంతో రివర్స్ పంపింగ్ ద్వారా ఎదురెక్కి వస్తున్న కాళేశ్వరం జలాలను ముప్కాల్ పంపు హౌజ్ వద్దకు చూడడానికి బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలంలోని భీమ్‌గల్,జాగిర్యాల్, కుప్కల్ గ్రామల రైతులు బస్సులో చూడడానికి వెళ్లారు. ఇటివలే శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి,ఆర్టీసీ చైర్మెన్ బాజీరెడ్డి గోవర్ధన్ లతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముప్కాల్ పంపు హౌజ్ ను ప్రారంభించారు.అప్పటి నుండి ఆ ప్రాంతం పర్యాటక కేంద్రంగా మారిపోయింది.ఎదురెక్కి వస్తున్న కాళేశ్వరం జలాలను తిలకించేందుకు రైతులు అక్కడికి వస్తున్నారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పునరుజ్జీవన పథకం రైతులు ఎంతో మేలు చేస్తుందని సంతోషం వ్యక్తం చేశారు.రైతుల ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో 24గంటల కరెంటు,రైతుబంధు,రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.ఇంకా ఈ రివర్స్ పంపింగ్ తో రైతులం వర్షాల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా చేసిన సిఎం కేసిఆర్,మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి రైతులు ధన్యవాదాలు తెలిపారు.





## ఎస్ఆర్ ట్రస్ట్ సౌజన్యంతో.. విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**పటాన్ చెరువిశాలభారతి:** ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సహకారంతో తెల్లాపూర్ మున్సిపల్ బిజెపి నాయకులు విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ లో బిజెపి ఉపాధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, మానిక రెడ్డి, వంశి, విష్ణు,వీణా, శాంతి, దేవేందర్, శ్రీకర్, సాయి నిఖిల్, తేజా,అఖిల్, మల్లేపల్లి కోమల, రవీందర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాలకు సూర్యాపేట పెట్టింది పేరు

- ప్రతీ ఉద్యమంలోనూ వ్యాపారుల పాత్ర కీలకం
- సాయుధ రైతాంగ పోరాటానికి ఊతమిచ్చింది వ్యాపారులే
- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నిర్మాణంలో సూర్యాపేట పాత్ర కీలకం
- తొలి,మలి దశ తెలంగాణా ఉద్యమాలకు ఊపిరి లూదిన నేల
- ఈనెల 16న కేసి గుప్త విగ్రహ పునరుద్ధరణ
- మంత్రి జగదీశ్వర్ రెడ్డి.



**సూర్యాపేట-విశాలభారతి:**

ప్రజా ఉద్యమాలకు సూర్యాపేట పెట్టింది పేరు అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతీ ఉద్యమం వెనుక వ్యాపార వర్గాలు కీలక పాత్ర వహించారని ఆయన ప్రశంశించారు. నాటి నైజాం పాలనకు వ్యతిరేకంగా ఈ గడ్డ మీద నుండే పోరాటం ప్రారంభం అయిందని ,ఆ పోరాటం వెనుక ముఖ్య భూమిక పోషించింది వ్యాపార వర్గాలే అన్న నగ్న సత్యాన్ని విస్మరించ రానిదన్నారు. శుక్రవారం ఉదయం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య ప్రముఖులతో ఇష్టాగోష్టిగా జరిగిన సమావేశంలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడారు.వ్యాపారం తో పాటు సమాజ సేవలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్న వర్తక వ్యాపార వర్గాలు నాటి తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం మొదలు,నిన్నటి వేరు తెలంగాణా ఉద్యమాలకు ఊపిరి లూదారని ఆయన గుర్తుచేశారు. నైజం పాలనకు వ్యతిరేకంగా పోరాటం మొదలైంది సూర్యాపేట లోనే నని అది కుడా వర్తక వ్యాపార వాణిజ్య వర్గాల ప్రోత్సాహం తోటే అని ఆయన తెలిపారు. ఆ తరువాత జరిగిన 1969 తెలంగాణా తొలి దశ ఉద్యమం మొదలు,1972 లో జరిగిన జై ఆంధ్రా ఉద్యమానికి వ్యతిరేకంగా ఉద్యమాలు మొదలైంది కుడా చైతన్యానానికి మారు పేరుగా నిలిచిన సూరాపేట నుండే అన్నారు. ఆ తరువాత క్రమంలో 1998 ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణా జనసభ పేరుతో వేరు తెలంగాణా ఉద్యమానికి ఊపిరి లూదిన నేల కూడా సూర్యాపేటే అని ఆయన చెప్పారు.

అటువంటి గడ్డ మీద నుండే బహుబందాలను దూరం చేసుకొని బొమ్మగాని ధర్మభిక్షం, ఆస్తి పాస్తులను వదులు కొని భీమిరెడ్డి నరసింహా రెడ్డి,నిజాయితీకి ప్రతిబింబంగా నిలిచిన ఉప్పుల మల్సూర్ లు సూర్యపేట బిడ్డలు కావడం మనం గర్వ పడే అంశమన్నారు.అటువంటి మహనీయుల స్ఫూర్తి వర్తమానానికి అందించాల్సిన గురుతర బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఎక్కడ కుడా ఆర్య వైశ్యులు వ్యాపారానికే పరిమితము కాలేదని వారి ప్రొత్సహంతోటే ఉద్యమాలు సాగాయని ఆయన గుర్తుచేశారు. మొన్నటికి మొన్న సూర్యపేట జిల్లా కేంద్రంలో బాలభవన్ ఏర్పడింది అంటే అది ముమ్మాటికి వనమా వెంకట్రామయ్య గొప్పతనమేనని ఆయన కొనియాడారు. అటువంటి వారిని స్మరించుకునేందుకే ఈ నెల 16 న సూర్యపేట జిల్లా కేంద్రంలో సేవాంకిత సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వనమా వెంకట్రామయ్య, గుండా వెంకటప్పయ్య లను స్మరించు కోవడం తో పాటు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించిన కేసి గుప్తా విగ్రహం రోడ్ల విస్తరణతో పక్కకు పోయినందున అదే రోజు పునరుద్ధరణ ఉంటుందని మంత్రి జగదీష్ రెడ్డి వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మీలా మహాదేవ్,మోరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్,తోట శ్యామ్, మా శెట్టి అనంత రాములు,బండారు రాజా, రాచర్ల కమలాకర్,మీలా వంశీ, బ్రాహ్మణపల్లి మురళీధర్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలితా ఆనంద్, రాచకొండ శ్రీనివాస్, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





## జాతి నిర్మాణంలో రాక్ ఇంజనీరింగ్ పాత్రపై గీతంలో చర్చాగోష్ఠి

**పటాన్‌చెరువిశాలభారతి:** జాతి నిర్మాణంలో రాక్ ఇంజనీరింగ్ పాత్ర అనే అంశంపై ఈ నెల 18న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ లో చర్చాగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ లో భాగంగా, భారత గనుల మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఎస్ఐఆర్ఎం) సౌజన్యంతో దీనిని నిర్వహిస్తున్నట్టు ప్రొఫెసర్ టి.మాధవి శుక్రవారం పేర్కొన్నారు.

హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మనదేశంలోని ఇరవైకి పైగా సంస్థల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆమె తెలిపారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రితో పాటు ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ హెచ్. ఎస్.వెంకటేష్, పలువురు శాస్త్రవేత్తలు ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు. వృత్తిజీవితంలో ఎదురయ్యే సవాళ్ళను గురించి అవగాహన కల్పించడంతో పాటు రాక్ ఇంజనీరింగ్కు సంబంధించిన పరిశోధనల సైద్ధాంతిక, ఆచరణాత్మక అంశాలపై నిపుణులు ఉపన్యసిస్తారన్నారు. సొరంగాలు, భూగర్భ గుహలు, త్రవ్వకాల ప్రాజెక్టులు, అణు విద్యుత్ ప్రాజెక్టులు, జల విద్యుత్ ప్రాజెక్టులు మొదలైన వాటిలో అవలంబిస్తున్న కొత్త సాంకేతికతలకు సంబంధించిన కేస్ స్టడీలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించనున్నట్టు డాక్టర్ మాధవి తెలిపారు. పెద్ద తవ్వకాల అనంతర ప్రభావాలను పర్యవేక్షించడంలో ఆధునిక పరికరాల పాత్రను కూడా వివరిస్తారన్నారు. సివిల్, మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, అనుబంధ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులకు ఈ చర్చాగోష్ఠి ఉపకరిస్తుందని ఆమె తెలిపారు. ఇతర వివరాల కోసం డాక్టర్ అరిజిత్ సాహా (70056 40623)ని సంప్రదించాలని లేదా asaha@gitam.edu కు ఈమెయిల్ చేయాలని డాక్టర్ మాధవి సూచించారు.



## కార్యకర్తలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీయే

**ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత**

**పటాన్ చెరువిశాలభారతి :** బిఆర్ఎస్ పార్టీకి వెన్నుముకగా నిలుస్తున్న కార్యకర్తలను అనునిత్యం అండగా నిలుస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన చెందిన తలుపుల వీరాచారి ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో.. పార్టీ తరపున రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో మృతుడి భార్య ప్రమీల కు ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని అన్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గౌరీ శంకర్ గౌడ్, వినోద్ గౌడ్, చక్రపాణి, లక్ష్మినారాయణ, రాజు, గోపాల్, పార్టీ మండల అధ్యక్షులు షేక్ మొహమ్మద్ హుస్సేన్, పాల్గొన్నారు.





## రైతన్నకు గోవులను అందజేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి:** రైతు కుటుంబ పోషణలో అండగా నిలిచే గోసంపదను రైతులకు అందించి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డిపేట, సుల్తాన్ పూర్ గ్రామాలతో పాటు గుమ్మడిదల మండల పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన రైతులకు బీరంగూడ గోశాల నుండి గోశాల నిర్వాహకులతో చేర్చించి 40 ఆవులను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన బర్రెలు ఆవులు వివిధ కారణాలతో మృతి చెందాయని తెలిపారు. దీని మూలంగా రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారిని ఆదుకోవాలన్న మానవతా దృక్పథంతో గోవులను పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 40 గోవులను అందించామని, త్వరలోనే మరిన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం గోశాల నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డిపేట సర్పంచ్ కృష్ణ, తాసిల్దార్ దశరథ్, ఎంఈఓ రాథోడ్, సీనియర్ నాయకులు రాజు, గోశాల నిర్వాహకులు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.



## అరుణ్ కి ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాలవిశాలభారతి:** చిట్యాల మండల ఉరుమడ్ల గ్రామపంచాయతీ కారోబార్ అరుణ్ కుమార్ భార్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎంపీడీవో బి. లాజర్ ఎంపీఓ,ఏ పద్మ చిట్యాల మండల పంచాయతీ కార్యదర్శులు మండల సిబ్బంది ఉపాధి హామీ అధికారులు కలిసి 27వేల రూ.ల ఆర్థిక సాయం అంద చేయడం జరిగింది. ఆమె కూతురు ఆకాంక్ష పేరుమీద డబ్బులు పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేయడం జరిగింది.

## స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

**బొల్లారం బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీ విశాల భారతి:** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని అరవింద్ హెయిర్ సెలూన్ ను బొల్లారం బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఏదో చేస్తాయని ఎదురు చూడకుండా తన కాళ్లపై తనను నిడబడుటకు స్వయంగా ఉపాధి మార్గాల ద్వారా యువత అభివృద్ధి చెందాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆనంద్ కృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. బిజెపి నాయకులు శివ, నరసింహ, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

**అస్వస్థతకు గురైన రాజును పరామర్శించిన రవీందర్ రెడ్డి**

**బొల్లారం మున్సిపాలిటీవిశాల భారతి:** ఇటీవల ఫలక్ నూమా ఎక్స్ప్రెస్ ప్రమాద ఘటనలో తన ప్రాణాలు పణంగా పెట్టి ఇతరుల ప్రాణాలు రక్షించాలని శక్తి వంచన లేకుండా ప్రయత్నించిన బొల్లారం నివాసి రాజును బిజెపి జిల్లా నాయకులు, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి శుక్రవారం నాడు పరామర్శించారు. తన వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇతరుల ప్రాణాల కొరకు ట్రైన్ భోగిలో చైను లాగి ప్రాణాల్ని కాపాడాలని ఆలోచన రావడం గొప్ప విశేషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి నరసింహారెడ్డి, సభ్యులు రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుడు అనిల్‌కు సన్మానం

**శేరిలింగంపల్లివిశాలభారతి :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దారుపల్లి అనిల్ కు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల మోమెంటును హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు చేతుల మీదుగా శుక్రవారం డివిజన్ పార్టీ కార్యాలయంలో అందుకున్నారు.ఈ మేరకు దారుపల్లి అనిల్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ నాటి తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరులు అసువులు బాసి,ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితమే నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తమ పోరాట ఫలితాలు నేడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన దక్షతతో సాకారం అయ్యాయి అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఈ విధంగా సన్మానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్,స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాస రావులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రదానోపాధ్యాయుడు వ్యవసాయం

- పాఠాలు చెప్పడం మరిచి వ్యవసాయం చేస్తున్నవైనం.?
- నాయకుల అండదండలు ఉన్నాయా.?
- పూర్తి వివరాలతో ప్రత్యేక కథనం త్వరలో





**చిట్యాల- విశాలభారతి:**

అతనో ప్రభుత్వ పాఠశాల ప్రదానోపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలు నేర్పాల్సిన అతను తన సొంత ప్రయోజనాల నిమిత్తం కొన్ని రోజులు వ్యవసాయం చేస్తూ కొన్ని రోజులు పాఠాలు చెపుతున్నాడు.ప్రభుత్వ ఉపాధ్యాయుడు వ్యవసాయం చేయడమేంటి అనుమానం రావచ్చు.
నిజమే తనకున్న పలుకుబడి, తెలివితేటలతో వ్యవసాయం చేసిన రోజు కూడా పాఠశాలకు హాజరైనట్టు సంతకాలు పెడుతూ ప్రభుత్వ జీతం తీసుకుంటూ వ్యవసాయం చేస్తున్నాడు. ప్రతినెల ప్రభుత్వం ఇచ్చే జీతం తీసుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుని గాలికొదిలేసాడు. వాలంటీర్ ని నియమించుకుని అతనే జీతం ఇస్తూ తన పనులు చేసుకుంటున్న వైనం. మరి విద్యార్థుల భవిష్యత్తు సంగతి ఏంటి.? విద్యార్థులకు పాఠాలు ఎవరు చెప్పాలి.? ఉన్నతాధికారులకు విషయం తెలియదా.? సదరు ప్రధానోపాధ్యాయుని వెనకాల ఉన్నది ఎవరు.? పూర్తి వివరాలతో ప్రత్యేక కథనం విశాలభారతి దినపత్రికలో త్వరలో.



## హరీష్ రావును కలిసిన ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులు

**శేరిలింగంపల్లివిశాలభారతి:** ఆర్.ఎం.పి,పి.ఎం.పి వైద్యులను గుర్తించేలా చట్టబద్ధత కల్పించేందుకు వైద్య శాఖ ఉన్నతాధికారులను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి,పిఎంపి పట్టణ, గ్రామీణ వైద్యులందరి తరఫున బిఆర్ పీఎస్, ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్య సంఘాల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వెంకట్ రెడ్డి ఆర్ఎంపి, పిఎంపి వైద్యులతో కలిసి శుక్రవారం మంత్రి హరీష్ రావు నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



## న్యాక్ అకాడమీ వర్కర్స్ సమస్యలు పరిష్కరిస్తాం

**బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బండి రమేష్**

**శేరిలింగంపల్లివిశాలభారతి:** మాదాపూర్ డివిజన్ పరిధిలోని న్యాక్ అకాడమీలో పని చేస్తున్న వర్కర్ సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారం సంగారెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అందులో భాగంగా వర్కర్స్ తో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అకాడమీలో పని చేస్తున్న వర్కర్స్ బాలకృష్ణ,లోకేష్,అన్వర్, శ్రీనివాస్, భాస్కర్ లు పలు సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రమోషన్స్ ఇంక్రిమెంట్ పిఆర్సి లేకుండా తమతో పని చేయిస్తున్నారని ఈ విషయాన్ని మాజీ హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి, బిజెపి ఎమ్మెల్యే ప్రభాకర్ తో పాటు ప్రస్తుత మంత్ర శ్రీనివాస్ గౌడ్ దృష్టికి కూడా తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు.న్యాక్ లో ముఖ్యంగా రాష్ట్రంలోని నలుమూలల నుంచి టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్ తదితర విద్యార్థతతో అకాడమీలో ఎలక్ట్రిషన్, ప్లంబర్,తాపి మేస్త్రి,వెల్డింగ్, కన్స్ట్రక్షన్ ఫీల్డ్ లో ట్రైనింగ్ ఇండస్ట్రీకి ఉద్యోగం చేయడానికి పంపిస్తామని 350 మంది వర్కర్స్ హైదరాబాదులో 150 మంది,మిగతా జిల్లాల్లో 200 మంది ఎంప్లాయిస్ ఉద్యోగం చేస్తున్నారని, ఔట్సోర్సింగ్,కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న మా వర్కర్స్ కు ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు.ఈ మేరకు బండి స్పందించి మాట్లాడుతూ మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సింగరావు, తెప్ప బాలరాజు,అంజద్, సలీం, సత్యారెడ్డి,సిల్వర్ మనీష్,కాకర్ల అరుణ, రవీందర్,సత్తయ్య, రమణ,తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి రాజకీయాలు రూపుమాపాలి

**అనంతగిరి విశాలభారతి:** కోదాడ నియోజకవర్గంలో తరతరాలుగా కుటుంబ రాజకీయాలు , అవినీతి రాజకీయాలను రూపుమాపడానికి నూతన రాజకీయ శకానికి నాంది పలకాలని మల్లె బోయిన అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో మన ఊరుకు మన వాడకు మన గడపకు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంజి యాదవ్ అనంతరం గొండ్రియాల కొత్తగూడెం గ్రామాలలో గడపగడపకు తిరిగి గ్రామస్తులను పలకరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదాడ నియోజకవర్గంలో నూతన రాజకీయ శకానికి నాంది పలకడానికి యువత ముందుకు రావాలని అన్నారు. రాబోయే రోజులలో కోదాడ నియోజకవర్గంలో కొత్త తరాన్ని, యువతని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా తిరిగి ప్రతి ఒక్కరిని పలకరించుకుంటూ వారి యొక్క సాధక బాధలు తెలుసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశినేని రాజశేఖర్ నాయుడు ,తోట కమలాకర్,కత్తిమాల వెంకన్న,కొమేర లింగయ్య,మోహన్,ఆంగోత్ కిషన్ నాయక్,మొక్క రమేష్,అప్పారావు,శ్రీనివాస్ యాదవ్,చింతకుంట సతీష్,జగ్గని బాబురావు,ముత్యాలరావు, బాపనయ్య,బుచ్చి రాములు,తిరపయ్య,రవి,కోటి ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెయూ వీసీగా వాకాటి కరుణ



- ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ నిర్ణయం
- సీనియర్ ఐఏఎస్ నియామకంతో సర్వత్రా హర్షం..
- అక్రమార్కుల గుండెల్లో గుబులు
- ప్రభుత్వం తెయూను గాడిలో పెట్టేందుకు సీరియస్ నజర్
- వీసీ రవీందర్‌గుప్తకు షరతులతో కూడిన బెయిల్
- రవీందర్ టీమ్‌కు త్వరలో ప్రభుత్వం బహుమానం..?

**నిజామాబాద్ బ్యూరోవిశాల భారతి:** అనుకున్నట్టే జరిగింది. తెలంగాణ యూనివర్సిటీని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకున్నది. ఇన్‌చార్జి వీసీగా సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ వాకాటి కరుణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె ప్రస్తుతం ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. రవీందర్ గుప్తా వీసీగా వర్సిటీ పరువు గంగలో కలిపాడు. దీంతో ప్రభుత్వం మరింత సీరియస్‌గా దీనిపై ఫోకస్ చేసింది. ఏసీబీ వలలో చిక్కిన రవీందర్ గుప్తా గురువారం షరతులతో కూడిన బెయిల్‌తో బయటకు వచ్చాడు.
పాస్‌పోర్టును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రతీ ఆదివారం స్టేషన్లో సంతకం చేయాలనే కండిషన్ విధించారు. ఎంక్వైరీ నడుస్తున్నది. గుప్తాకు అండగా నిలిచిన వారి అక్రమాలపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. పాత రిజిస్ట్రార్లతో పాటు ఓ పది టీమ్ పై ప్రభుత్వం నజర్ పెట్టినట్టు తెలుస్తోంది. త్వరలో అక్రమాల గుట్టు తేల్చి వీరికి బహుమానం అందజేయనున్నట్టు విశ్వసనీయ సమచారం. ఇకపై తెలంగాణ యూనివర్సిటీలో ఇలాంటి అక్రమాలకు తావే లేకుండా చేసేందుకు, పూర్తి ప్రక్షాళన దిశగా వర్సిటీ పాలన సాగనుంది. వాకాటి కరుణ రంగ ప్రవేశంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుండగా.. అక్రమార్కుల గుండెల్లో వణుకు మొదలయ్యింది.




## కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనాలు 27 వేల రూపాయలకు పెంచాలి.
- ఆర్ జనార్ధన్ ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**సూర్యాపేటవిశాలభారతి:** భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ రంగ సంస్థలలో నియమించుకొని వారికి కనీస వేతనాలను అమలు చేయకుండా, శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. కేజీబీవీ, మోడల్ స్కూల్, ఆశ, అంగన్వాడి, గ్రామపంచాయతీ వర్కర్లు అతి తక్కువ వేతనాల పొందుతున్నారని, వీరికి ఉద్యోగ భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 13 రోజులు నుండి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని, వారి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలన్నారు.భవన నిర్మాణ కార్మికుల క్లయిం లు మంజూరు చేయకుండా లేబర్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. 2020 సంవత్సరం నుండి క్లయిం లు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని మంజూరు చేయడంలో ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏ సి ఎల్, ఏ ఎల్ ఓ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఇన్చార్జిలు కొనసాగుతున్నారని దీనితో పనులలో అలసత్వం కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల క్లయిం లు కూడా పెండింగ్ లో ఉన్నాయని, శాశ్వత ప్రతిపాదికన లేబర్ అధికారుల ను నియమించాలని డిమాండ్ చేశారు.గత పది రోజుల నుండి భవన నిర్మాణ కార్మికులు లేబర్ గుర్తింపు కార్డు కోసం మీ సేవలో ఆన్ లైన్ చేస్తే కావడం లేదని దీని పై లేబర్ అధికారులు స్పందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు , మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఈనెల 20న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు దీనికి కార్మిక వర్గం పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కామల్ల శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శులు వీ. నరసింహారావు, దేసోజు మధు, జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, నాగెల్లి రామ నరసయ్య, దుర్గాప్రసాద్, మూరగుండ్ల మధు, కుమార్ తదతరులు పాల్గొన్నారు.



## వడ్త్య దేవేందర్ నాయక్ ని సన్మానించిన జేత్యాతండా యువకులు

**మల్లేపల్లివిశాలభారతి:** మల్లేపల్లి మండలం జేత్యాతండా గ్రామానికి చెందిన పలువురు యువకులు దేవరకొండ పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ ని మార్యదపూర్వకంగా కలిశారు. అనేక సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల మనసులను చూరగొంటు, యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నందున దేవేందర్ నాయక్ ని ఈ సందర్భంగా అభినందించారు. రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఉన్నతంగా ఎదిగి అట్టడుగు వర్గాల ప్రజలకు తన సేవలను అందించాలని కోరారు. ఈ రాజకీయ జైత్య యాత్రలో జెత్యాతండా దేవేందర్ నాయక్ తో కలిసి పనిస్తుందని వారు తెలియజేశారు. అనంతరం దేవేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉజ్వల భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని వాటిని యువకులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేసీఆర్ సారథ్యంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న బీఆర్ఎస్ పాలనను యువకులంతా మరింత ముందుకు తీసుకుపోవడానికి కృషి చేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా తన సేవలను గుర్తించి వాటిని ప్రజలకు అందజేస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలు,రమేష్, శివ,గణేష్,వెంకటేష్, హరికృష్ణ, రాము,గిరి పాల్గొన్నారు.

## ఈ వియంల పనితీరుపై అవగాహన



**నూతనకల్‌విశాలభారతి:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవియం) పనితీరుపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో నూతనకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద నమూనా ఈవీఎంల ద్వారా స్వయంగా ఓటు వేసి మండల తహసిల్దార్ జమీరుద్దీన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవీఎంల యొక్క కంట్రోల్ యూనిట్ , వివి ప్యాట్ ,బ్యాలెట్ యూనిట్ ,పనిచేసే విధానంపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుప్రజా ,సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య ,వీఆర్ఏలు సైదులు, జహంగీర్ పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు కడియం మద్దతు

**నూతనకల్ విశాలభారతి:** మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి అసెంబ్లీ కన్వీనర్ కాప రవి, మండల అధ్యక్షులు సంజీవరెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి హెడ్ కానిస్టేబుల్ సహకారం

- ప్రభుత్వ పాఠశాలలు, అనాధ ఆశ్రమాలలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ
- పేద విద్యార్థులకు తన వంతు కృషి చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ పాలవెల్లి రమేష్

**సూర్యాపేటవిశాలభారతి:** అనాధ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని హెడ్ కానిస్టేబుల్ పాలవెల్లి రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అనాధాశ్రమాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు, పెన్నులు, స్కూల్ బ్యాగ్ లు, షూ లు, డిక్షనరీ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008 నుండి నేటి వరకు జిల్లా కేంద్రంలోని పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తన సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అనాధ ఆశ్రమాల నిర్వాహకులు, శ్రీనివాస్, రమేష్, మదిన చారి ,వనజ ,ఎస్సై జహంగీర్ సిబ్బంది శ్రీకాంత్ ,ఆరిఫ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి సినిమా
శనివారం, 15 జూలై 2023, హైదరాబాద్
CINEMA



# ఈ సినిమా టీమ్ ను చూస్తుంటే గర్వంగా ఉంది

**: విజయ్ దేవరకొండ**

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన చిత్రం బేబీ. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ మీద ఈ చిత్రాన్ని ఎస్కేఎన్ నిర్మించారు. ఈ చిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే బేబీ సినిమాలోని పాటలు సెన్సేషన్ను క్రియేట్ చేశాయి. విజయ్ బుల్గానిన్ ఇచ్చిన సంగీతం సినిమాకు ప్రాణంగా నిలిచింది. టీజర్, ట్రైలర్లో సాయి రాజేష్ రాసిన డైలాగ్స్ అందరినీ కదిలించాయి. ఈ మూవీ జూలై 14న రిలీజ్ అయింది. అయితే జూలై 13న వేసిన ప్రీమియర్స్కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. విజయ్ దేవరకొండ ఈ ప్రీమియర్ షోను వీక్షించారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేను సినిమా గురించి మాట్లాడటానికి రాలేదు. ఆడియెన్స్ ఇంత బాగా సినిమా మీద ప్రేమ చూపిస్తున్నారు.. ఇక్కడకు వచ్చిన అందరికీ థాంక్స్. సాయి రాజేష్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఎస్కేఎన్, ధీరజ్లను చూస్తుంటే గర్వంగా ఉంది. ఆనంద్, వైష్ణవి, విరాజ్ ఇలా అందరూ కలిసి ఏడిపించారు. ఈ సినిమా టీమ్ ను చూస్తుంటే గర్వంగా ఉంది నాకు సినిమాను చూసి అందరూ ఎంజాయ్ చేయండి. సినిమా గురించి మళ్లీ తరువాత మాట్లాడుకుందామ'ని అన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ.. 'రెండున్నరేళ్లుగా కంటెంట్ను మాత్రమే నమ్మి సినిమాను తీశాం. నా స్నేహితుడు సాయి రాజేష్ తీసిన సినిమా. ఈ తరం వాళ్లు ప్రేమలో పడాలన్నా, ప్రేమ గురించి తెలుసుకోవాలన్నా కూడా బేబీ సినిమా వాళ్లకు పుస్తకంలాంటిది. ఆనంద్, వైష్ణవి, విరాజ్ అద్భుతంగా నటించారు. నన్ను నమ్మి ఆనంద్ను విజయ్ నా చేతుల్లో పెట్టాడు. రేపటి నుంచి బేబీ సంచలనాలు సృష్టించబోతోన్నాం. కల్ట్ బొమ్మ ఇచ్చామ'ని అన్నారు.

# నాయకుడు ప్రేక్షకులకు కనెక్ట్ కావడం ఆనందాన్ని ఇచ్చింది

కీర్తి సురేష్

ఉదయనిధి స్టాలిన్, వడివేలు, ఫహద్ ఫాసిల్, కీర్తి సురేష్ ప్రధాన పాత్రలు పోషించిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'మామన్నన్'. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించినఈ చిత్రం తమిళంలో సంచలన విజయం సాధించింది. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, సురేష్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని 'నాయకుడు' పేరుతో తెలుగులో గ్రాండ్ గా విడుదల చేశారు. ఈ రోజు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం యూనిక్ ఇంటెన్స్ కంటెంట్ తో అందరినీ అలరించి ఘన విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో కీర్తి సురేష్ విలేకరుల సమవేశంలో 'నాయకుడు' విశేషాలని పంచుకున్నారు. 'మామన్నన్' తమిళంలో గొప్ప విజయం సాధించింది. ఈ సినిమాలో ఓ కామన్ ఎమోషన్ వుంది. ఆ ఎమోషన్ తెలుగు ప్రేక్షకులకు కూడా కనెక్ట్ కావడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. మారి సెల్వరాజ్ గారి దర్శకత్వంలో పని చేయాలని ప్రతి హీరోయిన్ కు ఆసక్తి వుంటుంది. ఆయన కథలో అమ్మాయిలకు చాలా ప్రాముఖ్యత వుంటుంది. చిన్నగా మొదలైన గొడవ అది ఎంతకి దారితీస్తుందని చాలా బ్రిలియంట్ గా చూపించారు. ఈ చిత్రం నాకు ముందు లుక్ టెస్ట్ చేయలేదు. సింపుల్ అండ్ స్ట్రాంగ్ క్యారెక్టర్ ని అద్భుతంగా రాసుకున్నారు దర్శకుడు మారి. మాములుగా జీన్స్ షర్టు షూ వేసుకునే ఓ మామూలు అమ్మాయిని. షూటింగ్ కి గంట ముందు లుక్ టెస్ట్ చేసి ఫైనల్ చేశారు. మీరు గమనిస్తే ఉదయనిధి గారిది , నాది ఒకే డ్రెస్ స్టయిల్ వుంటుంది. 'నాకు షర్టు లేకపోతే మీ షర్టు వేసుకోవచ్చు కదా అని ఆయనతో సరదా అన్నా (నవ్వుతూ). ఉదయనిధి స్టాలిన్ గారు చాలా ఫన్ పర్సన్. ఆయనలో చాలా హ్యుమర్ వుంటుంది. సెట్స్ లో చాలా జాలీగా వుంటారు. ఈ సినిమా ఎంత ఇంటెన్స్ గా వుంటుందో దానికి పూర్తి విరుద్ధమైన వ్యక్తిత్వం ఆయనది. చాలా సరదాగా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. తమిళ్ లో సైరన్, రఘు తాత, రివాల్వర్ రీటా చిత్రాలు చేస్తున్నాను. తెలుగులో చిరంజీవి గారి 'భోళా శంకర్' ప్రేక్షకుల ముందుకు వస్తోంది.



# తెలుగులో తొలిసారి పాట పాడిన విశాల్



వరుస సినిమాలతో బిజీగా ఉన్న హీరో విశాల్.. పలు యాక్షన్ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ మాస్ ఆడియన్స్ మెప్పు పొందుతున్నారు. తన నటనతో ఎంతో మంది ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్న ఈ హీరో ఇప్పుడు 'మార్క్ ఆంటోనీ' అనే పాన్ ఇండియా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ గా ఈ మూవీ రూపొందుతోంది. ఈ సినిమాలో విశాల్ కి జోడీగా రీతూ వర్మ నటిస్తోంది. ఎస్.జె.సూర్య, సునీల్, సెల్వ రాఘవన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ వినోద్ కుమార్ నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం చివరి దశ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సెప్టెంబర్ 15న విడుదల చేయబోతున్నట్లుగా ఇప్పటికే మేకర్స్ తెలిపారు. ఇందులో భాగంగా చిత్ర ప్రమోషన్స్ వేగవంతం చేసిన టీం.. తాజాగా ఈ సినిమా నుంచి విశాల్ ఆలపించిన అదరద సాంగ్ ప్రోమో రిలీజ్ చేశారు. అదరద గుండె అదరద మావా.. బెదరగ బెంగ మొదలవదా అంటూ సాగిపోతున్న ఈ పాటను విశాల్ ఫుల్ ఎనర్జీతో పాడారు. దీంతో ఈ సాంగ్ ప్రోమో క్షణాల్లో వైరల్ గా మారింది. ఈ 'మార్క్ ఆంటోని' మూవీలో విశాల్ పాడిన ఈ సాంగ్ హైలైట్ కానుందట. భారీ యాక్షన్ సన్నివేశాలు, సైన్స్ ఫిక్షన్ అంశాలతో, అక్కడక్కడ ఎస్.జె.సూర్య కామెడీ టైమింతో ఈ చిత్రం ఆద్యంతం అందరినీ అలరించనుంది. చిత్ర ప్రమోషన్స్ పై స్పెషల్ ఫోకస్ పెట్టిన టీం.. ఎప్పటికప్పుడు సినిమాపై హైప్ పెంచే అప్ డేట్స్ వదులుతున్నారు.

# 'వృషభ'లో హీరో రోషన్ మేక



మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'వృషభ'. రీసెంట్ గా సినిమా గురించి అనౌన్స్మెంట్ రాగానే ఎక్స్పెక్టేషన్స్ పెరిగాయి. అభిమానులు, సినీ ప్రేమికులు సినిమా అప్డేట్స్ గురించి ఎగ్జయిట్ మెంట్ తో వెయిట్ చేస్తున్నారు. వృషభ చిత్రంలో మోహన్ లాల్ తనయుడుగా ఎవరు నటిస్తారనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. తాజాగా దీనికి సంబంధించి మేకర్స్ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ మేక.. ఈ చిత్రంలో మోహన్ లాల్ కొడుకు పాత్రలో కనిపించబోతున్నారు. 2024లో భారీ బడ్జెట్ తో వృషభ తెరకెక్కనుంది. ఈ సందర్భంగా ఏవీఎస్ స్టూడియోస్ అధినేత, నిర్మాత అభిషేక్ వ్యాస్ మాట్లాడుతూ ''సినిమాను అత్యద్భుతంగా తెరకెక్కించేలా సన్నాహాలు చేస్తున్నాం. ప్రతీ సన్నివేశాన్ని అభిమానులు ఎంజాయ్ చేసేలా రూపొందించాలనే ఆలోచనతో తెరకెక్కిస్తున్నాం. ఈ నేపథ్యంలో మోహన్ లాల్ తనయుడిగా టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ కనిపించనున్నారు. సినిమాలో ఎంతో కీలకమైన ఆ పాత్రకు రోషన్ తన టాలెంట్ తో ఒదిగిపోతారు. త్వరలోనే మరిన్ని వివరాలను తెలియజేస్తాం'' అన్నారు. రోషన్ మేక మాట్లాడుతూ ''మోహన్లాల్గారి వంటి గొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకోవటం గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. వృషభ చిత్రంలో నేను చేయబోయే పాత్ర చాలెజింగ్గా ఉంటుంది. డైరెక్టర్ నందగారి అంచనాలను రీచ్ కావటానికి సిద్ధమవుతున్నాను. ఇంత భారీ చిత్రంలో నటించటం గౌరవంగా భావిస్తున్నాను'' అన్నారు.



# మతి పోగొడ్తున్న కేథరిన్..!

టాలీవుడ్ హాట్ బ్యూటీల్లో కేథరిన్ థెస్రా ఒకరు. ఆమె అందానికి ఎవరైనా ఇట్లే ఫిధా అయిపోవాల్సిందే. చూడగానే ఆకట్టుకునే పర్సనాలిటీ ఆమెది. అయితే ఎంత అందం ఉన్నా ఆకట్టుకునే లా నటించగల సత్తా ఉన్నా కేథరిన్ స్టార్ హీరోయిన్ హోదా మాత్రం అందుకోలేకపోయింది. ఆమెకు స్టార్ హీరోలతో నటించే అవకాశమే రాలేదా అంటే వచ్చింది. అల్లు అర్జున్ తోనే రెండు సార్లు నటించింది. రానా లాంటి హీరోతో కూడా స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ దాదాపు ఆమె స్టార్ హీరోలతో చేసిన రోల్స్ అన్నీ సెకండ్ హీరోయిన్ కేటగిరిలోకి వెళ్లిపోయాయి. దీంతో ఆమెలో ఎంత టాలెంట్ ఉన్నా స్టార్ రేంజ కి వెళ్లలేకపోయింది. కానీ పలు భాషల్లో నటించి మాత్రం ఆకట్టుకుంది. అయితే ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా చురుకుగా ఉంటుంది. తన ఫోటోలతో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేసి అందాల విస్ఫోటనం సృష్టించింది. పొట్టి డ్రెస్ లో అందాలన్నీ ఆరబోసేసింది. ఇప్పుడు ఆమె ఫోటోలకు కుర్రాళ్లు దాసోహమైపోతున్నారు. కేథరిన్ చాలా కాలం తర్వాత తెలుగులో ఓ సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయ్యింది. ఓదెల రైల్వే స్టేషన్ చిత్ర దర్శకుడు అశోక్ తేజ తో కలిసి కేథరిన్ ఓ యాక్షన్ థ్రిల్లర్ లో నటిస్తున్నారు. ఈ మూవీలో కేథరిన్ సరసన జా 'జార్జి రెడ్డి ' 'వంగవీటి' చిత్రాలతో గుర్తింపు పొందిన సందీప్ మాధవ్ ఇందులో హీరోగా నటించనున్నారు.





# రజాకర్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ

బీజేపీ నేత గూడూరు నారాయణ రెడ్డి సారథ్యంలో నిర్మితమైన 'రజాకార్' సినిమా పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం హైదరాబాద్ లో జరిగింది. కార్యక్రమానికి బండి సంజయ్ హాజరై పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మతం పేరుతో కాకుండా అందరికీ వాస్తవాలను ప్రజల ముందుంచాలనే లక్ష్యంతో రజాకార్ సినిమా తీసిన యూనిట్ కు ఆయన అభినందనలు తెలిపారు. కశ్మీర్ ఫైల్స్ సినిమా చూశాక పాతబస్తీ ఫైల్స్ తీయాలని గూడూరు నారాయణరెడ్డికి తాను సూచించినట్లుగా చెప్పారు. అదే సమయంలో రజాకార్ ఫైల్స్ పై చర్చ జరిగిందన్నారు.18 నుంచి 40 ఏళ్లలోపు ప్రజలకు రజాకార్ పాలన ఎలా ఉండేదో తెలియదని అన్నారు. కొందరు కావాలనే ఉస్మానియా, చార్మినార్ ను చూపించి నిజాం పాలనను గొప్పగా చిత్రీకరించే యత్నం చేశారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రజాకార్ సినిమా తీసే సమయంలో అనేక ఇబ్బందులొచ్చాయని, గూడూరు నారాయణరెడ్డికి ఒక దశలో కన్నీళ్లు వచ్చాయని, అయినా షూటింగ్ ఆపకుండా తీస్తున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా 'రజాకార్' సినిమాకు విస్తృత ప్రచారం కల్పించాలని బండి సూచించారు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.